
PRGI NO : TGTEL/26/A2002
EDITOR: PEMBI MAHENDHAR
# నవగీతం
NAVAGEETAM DINAPATHRIKA
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 49 పేజీలు : 8 సోమవారం 13 జూలై 2026 వెల : 4/-




## వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే వాడుకుంటున్నారు



- విదేశాల్లో కుట్రలు చేస్తున్నారంటూ ఆరోపణ
- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఫైర్
- వయనాడ్ కొండచరియల ఘటన తర్వాత రాహుల్ అక్కడికి వెళ్లలేదని విమర్శలు
- రాజకీయ లబ్ధి కోసమే వయనాడ్‌ను వాడుకుంటున్నారని ఆరోపణలు

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

- రక్షణ రంగంలో కేంద్రం కీలక సంస్కరణలు
- అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీలో ప్రైవేట్ కంపెనీలకు అవకాశం
- రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కేంద్రం కొత్త వ్యూహం
- ఎగుమతులు, స్వదేశీ తయారీ సామర్థ్యం పెంపే ప్రధాన లక్ష్యం



# కరవు సమస్యను జటిలం చేయొద్దు



- నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు
- నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్
- కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా

**హైదరాబాద్**
మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే - మిగతా3లో



## ఇరాన్ ప్రతీకార చర్యలు...

- అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత
- మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా
- అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు
- జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటన
- తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

# వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం

- ఈ కూరగాయలు సాగు చేస్తే మేలు!
- ఎల్‌నినో ప్రభావం వల్ల సరిపడా కురవని వర్షాలు
- వానలు లేకపోవడంతో భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం
- వ్యవసాయం చేయడానికి ఆసక్తి కనబరచని రైతులు



**హైదరాబాద్**
వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు స్వల్పకాలిక ఉద్యాన పంటలు పండిచడం వల్ల నీటి ఎద్దడిని అధిగమించవచ్చని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎంవీ మధుసూదన్ అన్నారు. ఎల్?నినో ప్రభావంతో అవసరమైనంత మేర వర్షాలు కురవడం లేదని వాతవరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఉద్యాన పంటల సేద్యం పెరగనున్న నేపథ్యంలో ఆయన ఈటీవీ భారత్?తో మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఏవీ పండించాలో తెలిసేలా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అవి ఆయన మాటల్లోనే, గత సంవత్సరం క్వింటా మిర్చి రూ.21 వేలకు పైగా ధర పలికింది. ధరలు బాగున్నా ఎల్?నినో కారణంగా సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం లేదు. వర్షాపాతం తగ్గినట్లయితే భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి నెలకొంటుందని రైతులు ఆశించినంత స్థాయిలో ఆసక్తి కనబరచడం లేదు. ఐసీఎంఆర్ సూచనల ప్రకారం ప్రతి వ్యక్తి రోజూ 300 గ్రాముల కూరగాయలు తీసుకోవాలి. ఖమ్మం జిల్లాలో ఉన్న జనాభా ప్రకారం 30 వేల ఎకరాల్లోనే పండించారు. ఈసారి సాగు విస్తీర్ణం రెట్టింపు - మిగతా3లో

## నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

- కోట్ల వ్యాపారం జరుగుతున్నా ఉపాధి కోల్పోతున్న లక్షలాది నేత కార్మికులు!
- నకిలీ బనారస్ చీరలతో తీవ్రంగా దెబ్బతిన్న అసలైన చీరల మార్కెట్
- ఉపాధి కోల్పోయిన 4 లక్షల మంది వరకు నేత కార్మికులు
- ఒరిజినల్ బ్రాండ్‌కు క్యూఆర్ కోడ్ వ్యవస్థ తీసుకురావాలని విజ్ఞప్తి





## మంత్రిగారికే షాక్..

- చిల్లర లేదని బస్సు దింపేసిన కండక్టర్!
- మారువేషంలో బీఎంటీసీ బస్సు ఎక్కిన కర్ణాటక రవాణా మంత్రి
- టికెట్ కోసం చిల్లర ఇవ్వలేదని బస్సు దిగిపొమ్మన్న కండక్టర్
- మాస్క్ ధరించడంతో మంత్రిని గుర్తుపట్టని బస్సు సిబ్బంది

# ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు

- హైదరాబాద్‌లో నిర్మించేందుకు సన్నాహాలు
- పలు ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటు
- తొలుత మూడు ప్రాంతాల్లో నిర్మాణం
- స్థల కొరత ఉన్న ప్రదేశాల ఎంపిక
- ప్రజా భద్రత కోసం చర్యలు తీసుకుంటామన్న అధికారులు
- హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు



**హైదరాబాద్**
వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో భూములకు ఏ మేరకు ధరలు పలుకుతున్నాయో ఇటీవల సర్కారు వేలం ద్వారా స్పష్టమవుతోంది. రూ.వందల కోట్ల విలువైన స్థలాలను ప్రైవేట్ భూయజమానులు మల్టీ పర్పస్ కోసం వినియోగించే పద్ధతులనే ప్రభుత్వం కూడా పాటించాలని యోచిస్తోంది. దీని కోసం నగర వ్యాప్తంగా నిర్మించిన భారీ ఫ్లైఓవర్ల కింది ప్రదేశాలను ఎంచుకుంది. పలు ప్రాంతాల్లో వీటి కింద విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటివరకు నగరంలోని ఫ్లైఓవర్ల కింద పూల మొక్కలు పెంచడం, చిన్నారులకు ఆటస్థలాలు, వాహనాల పార్కింగ్ చేయడం కోసం కేటాయించడం చూశాం. ఇకపై ఆ స్థలాల్లో 33/11 విద్యుత్ ఉపకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. నగరం అంతటా వివిధ ఫ్లైఓవర్ల కింద పది వరకు సబ్‌స్టేషన్లను నిర్మించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) ప్రణాళికలు రూపొందించింది. మొదట మూడు ప్రాంతాల్లో నిర్మాణం ప్రారంభం కానుంది. ఇందుకోసం ఫ్లైఓవర్ల కింద అనువైన స్థలాలను ఇప్పటికే అధికారులు గుర్తించారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలోకి వచ్చే పది - మిగతా3లో



# వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్

- హైదరాబాద్‌కు 3 కొత్త కారిడార్లు..
- తొలి సర్వీస్ ఎక్కడి నుంచి ఎక్కడికంటే?
- ల2027 ఆగస్టు 15 నుంచి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్
- సూరత్-బిలిమోరా మార్గంలో మొదటి సర్వీస్ ప్రారంభం
- హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లు
- ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి
- తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

# వయనాడ్‌ను రాజకీయ మనుగడ కోసమే వాడుకుంటున్నారు

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించింది. కేరళలోని వయనాడ్‌లో ఇటీవల జరిగిన కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు ఇద్దరూ వెళ్లలేదని ఆరోపించింది. జులై 7న కేరళలోని వయనాడ్ జిల్లాలో అనక్కంపోయిల్- మెప్పాడి ట్విన్ ట్యూబ్ టన్నెల్ ప్రాజెక్ట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా- ప్రస్తుతం వయనాడ్ లోక్‌సభ ఎంపీగా ఉన్న ప్రియాంక గాంధీ వాద్రా, గతంలో అదే నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన రాహుల్ గాంధీ ఇద్దరూ బాధిత కుటుంబాల్ని పరామర్శించేందుకు వెళ్లలేదని విమర్శించారు. 'సోషల్ మీడియాలో ఒక సంతాప సందేశం పోస్ట్ చేయడం తప్ప బాధితుల వద్దకు వెళ్లి వారిని ఓదార్చే ప్రయత్నం కూడా చేయలేదు. మీరు రాజకీయ పర్యటకులు మాత్రమే. ప్రజలకు అవసరమైన సమయంలో కనిపించరు. అందుకే మీరు పార్ట్ టైమ్ రాజకీయ నాయకులు. ఇది నిజంగా సిగ్గుచేటు' అని తుహిన్ సిన్హా వ్యాఖ్యానించారు. వయవాడ్‌ను గాంధీ కుటుంబం కేవలం తమ రాజకీయ మనుగడ కోసం, రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2024 జులైలో వయనాడ్‌లో జరిగిన భారీ కొండ చరియల విపత్తులో వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను కూడా ఆయన ప్రస్తావించారు. అప్పట్లో కూడా రాహుల్ గాంధీ ఆలస్యంగా అక్కడికి వెళ్లారని, ఇప్పుడు మరోసారి ప్రజలు కష్టాల్లో ఉన్న



సమయంలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.

**వయనాడ్‌లో రాహుల్ గాంధీ అసలేం చేశారు?**

రాహుల్ 2019లో వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికై, తర్వాత రాయ్‌బరేలీ నుంచి గెలిచిన వెంటనే వయనాడ్‌ను వదిలేశారని అన్నారు సిన్హా. అమేథీ కూడా దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోలేదని, అందుకే రాహుల్ చివరకు ఆ నియోజకవర్గాన్ని కూడా వదిలి వెళ్లాల్సి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు ప్రియాంక గాంధీ కూడా భవిష్యత్తులో దిల్లీకి దగ్గరగా మరో సురక్షితమైన నియోజకవర్గం దొరికితే వయనాడ్‌ను వదిలేస్తారని ఆరోపించారు. పర్యావరణం పరంగా అత్యంత సున్నితమైన ప్రాంతమైన వయనాడ్‌లో కొండ చరియల ప్రమాదాల్ని తగ్గించేందుకు రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని బీజేపీ ప్రశ్నించింది. 2019 నుంచి 2024 వరకు ఎంపీగా ఉన్నా పర్యావరణ పరిరక్షణ, విపత్తు నివారణ చర్యల విషయంలో గాంధీ కుటుంబం విఫలమైందని విమర్శించింది.

**'మోదీ ప్రతిష్ఠ పెంచుతుంటే రాహుల్ కుట్రలు చేస్తున్నారు'**

మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేపట్టిన విదేశీ పర్యటనలతో భారత్‌కు దౌత్య పరంగా గొప్ప విజయాల్ని తీసుకొచ్చారని బీజేపీ ప్రశంసించింది. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీపై విమర్శలు చేసింది. బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ- ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ద్వారా భారత ప్రతిష్ఠను మరింత పెంచారని అన్నారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో స్వయంగా మోదీ విధానాల్ని అనుసరిస్తున్నానని చెప్పడం, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారతదేశంలో మోదీ నాయకత్వంలో వచ్చిన మార్పుల్ని ప్రశంసించడం వంటి అంశాల్ని సంబిత్ పాత్రా ప్రస్తావించారు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు గౌరవం మరింత పెరిగిందని, పలు దేశాలతో సంబంధాలు బలోపేతం అయ్యాయని అన్నారు. 'ప్రధాని మోదీ దేశానికి విజయాల్ని తీసుకొచ్చారు. ఇదే సమయంలో విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ మూసివేసిన గదుల్లో దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారేమో?' అంటూ సంబిత్ పాత్రా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జులై 10న ప్రయాగ్ రాజ్‌లో జరగాల్సిన రాహుల్ గాంధీ కార్యక్రమం వాయిదా పడిందని, పట్నాలోని మరో కార్యక్రమం కూడా రద్దైందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన లండన్, ఐస్‌లాండ్, జర్మనీ వంటి దేశాల్లో పర్యటిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఫలితాల్ని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారని, ప్రతిపక్షాలు కూడా వాటిని గుర్తించాలని సంబిత్ పాత్రా సూచించారు.

# క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాలన్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.

అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన ప్లా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకెఐ, రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణిని అనుసంధానించనున్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా





ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందింది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది.

ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్ట్స్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం రక్షణతో పాటు దాడి చేసే సామర్థ్యాన్ని కూడా వేగంగా పెంచే చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో ఐదో వ్యవస్థ ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే దేశ భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను ఆత్మాహుతి డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షించేందుకు రష్యాకు చెందిన పాంట్‌సిర్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా వినియోగించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# నకిలీ 'బనారసీ' చీరల ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన వారణాసిలోని బనారసీ పట్టు చీరల పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది బనారసీ చీరల్ని కొనుగోలు చేస్తున్నప్పటికీ వాటిని నేసే నేత కార్మికుల జీవితాలు మాత్రం దయనీయంగా మారాయి. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నా క్షేత్రస్థాయిలో నేతన్నల బతుకులు మాత్రం ఛిద్రమవుతున్నాయి. ఈ రంగంలో నకిలీ బనారసీ చీరల మార్కెట్ విస్తరించడంతో అసలైన బనారస్ చీరలకు డిమాండ్ తగ్గి వేలాది, లక్షలాది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయి. వారణాసి టెక్స్‌టైల్ పరిశ్రమలోని చీకటి కోణాన్ని, నేతన్నల కన్నీటి గాథలు ఈటీవీ భారత్ తీసుకొచ్చింది. వారణాసిలోని సరయ్యా, జలాలిపురా, లోహ్తా, కాటన్ మిల్ వంటి ప్రాంతాలు ఒకప్పుడు బనారసీ చీరల తయారీకి ప్రధాన కేంద్రాలుగా ఉండేవి. వేల సంఖ్యలో పవర్‌లూమ్ యంత్రాలు నిరంతరం పనిచేస్తూ ఉండేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పరిశ్రమకు చెందిన వర్గాల అంచనా ప్రకారం సుమారు 50 వేల నుంచి 60 వేల వరకు పవర్‌లూమ్ యంత్రాలు పనిచేయకుండా నిలిచిపోయాయి. దీంతో 4 లక్షల మందికిపైగా నేత కార్మికులు తమ సంప్రదాయ వృత్తిని వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా ఇతర చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

**నకిలీ బనారసీ చీరలే అసలు సమస్య**



ఈటీవీ భారత్ దీనికి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నంలో అసలు కారణం బయటపడింది. అదే బనారసీ చీరల ఫేక్ మార్కెట్. అవును నేత కార్మికులు, వ్యాపార సంఘాల ప్రతినిధుల అభిప్రాయం ప్రకారం పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం నకిలీ బనారసీ చీరల విక్రయమే. సూరత్ సహా ఇతర రాష్ట్రాల్లో తయారయ్యే నకిలీ చీరలను బనారసీ చీరలుగా చలామణీ చేస్తున్నారు. రూపంలో ఈ నకిలీ చీరలు అసలైన వాటిని పోలి ఉండటంతో వినియోగదారులు తేడా గుర్తించలేక మోసపోతున్నారు. ఇలా మార్కెట్లో నకిలీల హవా పెరగడంతో కష్టపడి నేసిన అసలైన బనారసీ చీరలకు సరైన ధర దక్కడం లేదు. పెరిగిన ఖర్చులు- తగ్గిన ఆదాయం

నకిలీ చీరల ముప్పుతో పాటు విద్యుత్ ఛార్జీలు, ముడి సరుకుల ధరలు పెరగడం కూడా నేత కార్మికుల్ని కోలుకోకుండా దెబ్బతీస్తోంది. ఒకప్పుడు చీరలు నేస్తూ కుటుంబాల్ని పోషించిన అనేక మంది ఇప్పుడు పొట్టకూటి కోసం ఇతర వృత్తుల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చీరలు నేయడం మానేసి ప్రస్తుతం కిరాణా దుకాణం నడుపుకుంటున్న షంషేర్ మాట్లాడుతూ- '16 నెలల కిందటి వరకు చీరలు నేసేవాడిని. కానీ పని పూర్తిగా తగ్గిపోయింది. రోజుకు రూ. 200 తో కుటుంబాన్ని పోషించడం అసాధ్యంగా మారింది. పిల్లల్ని మంచి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివించేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి బాలేక మదర్సాలో చదివించాల్సి వస్తోంది. అందుకే ఈ వృత్తిని వదిలేయాల్సి వచ్చింది.' అని ఆవేదన వ్యక్తం చేశారు.

**80 శాతం వ్యాపారంపై ప్రభావం**

నకిలీ చీరల కారణంగా సంప్రదాయ బనారసీ చీరల ప్రతిష్ఠ దెబ్బతింటోందన్నారు బనారసీ చీరల వ్యాపారి రాకేష్. వారణాసికి వచ్చే పర్యటకులు షాపుల్లో కనిపించే ప్రతి చీరను అసలైన బనారసీ చీరగానే భావించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో వినియోగదారులు మోసపోతుండగా, ఒరిజినల్ చీరల వ్యాపారం దాదాపు 80 శాతం వరకు ప్రభావితమైందన్నారు.

## అక్టోబర్ 27న ఇజ్రాయెల్‌లో ఎన్నికలు.. నెతన్యాహు ప్రభుత్వానికి ఆఖరి రోజు అదే..!



పశ్చిమాసియాలో యుద్ధం, అస్థిర పరిస్థితులు కొనసాగుతుండగానే ఇజ్రాయెల్‌లో సార్వత్రిక ఎన్నికలకు తెరలేవనుంది. ఈ ఏడాది అక్టోబర్ 27న ఆ దేశంలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని లీకుడ్ ప్రభుత్వం నాలుగేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నందున ఎలక్షన్లకు సమయం వచ్చిందని ఆదివారం ఇజ్రాయేల్ మీడియా తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వం జూలై 17 వరకే కొనసాగనుంది. ఇజ్రాయేల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం మరో నాలుగు రోజులే ఉండనుంది. దాంతో, అధికార లీకుడ్ పార్టీ సీనియర్ నాయకుడు అఫిర్ కట్జ్ టైమ్స్ ఇజ్రాయేల్ వార్త సంస్థతో మాట్లాడుతూ.. అక్టోబర్ 27న ఎన్నికలు ఉంటాయని వెల్లడించాయి. 1988 తర్వాత షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లకు జరుగనున్న మొట్టమొదటి ఎన్నికలు ఇవే. అంతేకాదు గత 50 ఏళ్లలో పూర్తికాలం అధికారంలో కొనసాగిన ప్రభుత్వంగా బెంజమిన్ నెతన్యాహు సర్కార్ గుర్తింపు సాధించనుంది.

**జూలై 17 నుంచే**

జూలై 17 నుంచే ఎన్నికల ప్రక్రియ మొదలవ్వనుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా సెప్టెంబర్ 7 కల్లా సిద్ధం కానుందని ఇజ్రాయేల్ మీడియా పేర్కొంది. 120 ఎంపీ స్థానాలకు 61 సీట్లు గెలుపొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే.. నెతన్యాహు నేతృత్వంలోని లీకుడ్ పార్టీకి, గడి ఐసెన్‌కోట్ సారథ్యంలోని యషార్ పార్టీకి ఎన్నికల్లో తలా 23 సీట్లు వస్తాయని ఓ మీడియా సంస్థ అంచనా వేసింది. మరో సంస్థ మాత్రం ఐసెన్‌కోట్ పార్టీకి సంపూర్ణ ఆధిపత్యం లభిస్తుందని తెలిపింది.

## ఇరాన్ ప్రతీకార చర్యలు



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది. రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

## మంత్రిగారికే షాక్..



సాధారణ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మారువేషంలో బయలుదేరిన కర్ణాటక రవాణా శాఖ మంత్రి భైరతి సురేశ్‌కు చేదు అనుభవం ఎదురైంది. టికెట్ కోసం చిల్లర లేకపోవడంతో ఓ బీఎంటీసీ బస్సు కండక్టర్ ఆయన్ను బస్సు దిగిపొమ్మన్నారు. ఈ సంఘటన బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది.

**అసలేం జరిగిందంటే..!**

మంత్రి భైరతి సురేశ్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన మాస్క్ ధరించి, సాధారణ ప్రయాణికుడిలా హెబ్బాల్ నుంచి నాగశెట్టిహళ్లి వెళ్లేందుకు బీఎంటీసీ బస్సు ఎక్కారు. రెండు టికెట్లు కొని, కండక్టర్‌కు రూ. 100 నోటు ఇచ్చారు. అయితే, కండక్టర్ చిల్లర ఇవ్వాలని అడగ్గా, తన వద్ద లేదని మంత్రి బదులిచ్చారు. దీంతో తన వద్ద కూడా చిల్లర లేదని, సరిగ్గా డబ్బులు చెల్లించలేకపోతే బస్సు దిగిపోవాలని కండక్టర్ స్పష్టం చేశారు. మంత్రి మాస్క్ ధరించి ఉండటంతో కండక్టర్ ఆయన్ను గుర్తుపట్టలేకపోయారు. దీనిపై మంత్రి ఏమీ మాట్లాడకుండా మౌనంగా బస్సు దిగిపోయారు. అనంతరం నాగశెట్టిహళ్లి నుంచి కొద్ది దూరం ప్రయాణించేందుకు మంత్రి ఓ ఆటో ఎక్కారు. మీటర్‌లో ఛార్జీ రూ. 30 చూపించగా, డ్రైవర్ రూ. 36 డిమాండ్ చేశాడు. ఎందుకని ప్రశ్నించగా.. మీటర్‌ను త్వరలో సరిచేయిస్తానని సమాధానమిచ్చాడు. చివరికి మంత్రి అతనికి రూ. 40 ఇచ్చి ఆటో దిగారు. ఈ తనిఖీ ద్వారా ప్రజా రవాణాలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జూలై 2026

# పచ్చని పొలాల గుండా ప్రాజెక్టు గుబులు పుట్టిస్తున్న బుల్లెట్ రైలు

**బుల్లెట్‌రైలు మార్గానికి మార్కింగ్ వేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం**

**పంట పొలాల మధ్య నుంచే ముంబయికి మార్గం**

**శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం**



సాధారణంగా హైదరాబాద్? నుంచి బెంగళురుకు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తే 9 నుంచి 11 గంటల్లో చేరుకో గలుగుతాం. రైలు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 10 గంటల సమయం పడుతుంది. అదే బుల్లెట్? రైళ్లు అందుబాటులోకి వస్తే కేవలం రెండు గంటల్లోనే ఆ గమ్యాన్ని చేరుకో గలుగుతాం. అయితే బుల్లెట్? రైల్? కారిడార్ల నిర్మాణానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ నగర శివారుల్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి బుల్లెట్? రైలు మార్గాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు యంత్రాంగం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే సంబంధిత అధికారులు ప్రాజెక్టుకు సంబంధించి మార్కింగ్ చేస్తోన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ నిర్మాణం జరిగే మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే వెళ్తోంది. దీంతో అన్నదాతల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

**600 ఎకరాల భూమి కేటాయింపు**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఏడు బుల్లెట్ రైల్? కారిడార్లలో తెలంగాణలో మూడు రూట్లు ఏర్పాటవుతున్నాయి. ఇదే విషయాన్ని సంబంధిత రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ కూడా చెప్పారు. శంషాబాద్?లోని రాజీవ్?గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరిలోని బహదుర్?గూడ ప్రాంతంలో బుల్లెట్? రైల్? ప్రాజెక్టు కోసం ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం 600 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడి నుంచి మూడు బుల్లెట్? ట్రైన్? కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

**పంట పొలాల మధ్య నుంచే మార్కింగ్**

ఇందులో భాగంగానే హైదరాబాద్-అమరావతి-చెన్నై, శంషాబాద్-ముంబయి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్‌గూడ వద్ద మొదలై మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా ఈ కారిడార్‌ను నిర్మించను న్నారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం ప్రాజెక్టు చేపట్టే ప్రాంతాలపై మార్కింగ్‌లు వేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి, చౌదరిగూడ, కేబీదొడ్డి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని సురంగల్, అమ్డాపూర్, కేతిరెడ్డిపల్లి కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. రైలు అత్యంత వేగంతో ప్రయాణించనున్న నేపథ్యంలో మార్గంలో వంకరలు లేకుండా చూస్తున్నారు. దీనిలో భాగంగా ఎలాంటి వంకరలు లేకుండా ప్రతి 5 కి.మీ. ఒక చోట మార్కింగ్ వేస్తున్నారు. ఈ మార్కింగ్‌లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నాలుగు వరుసల్లో నిర్మాణాలు**

ప్రస్తుతం మార్కింగ్ చేస్తున్న బుల్లెట్ రైలు మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మించనున్నట్టు తెలుస్తోంది. దీనికోసం దాదాపు 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. అయితే ఈ నిర్మాణం చేపట్టే మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే అధికంగా ఉండటం గమనార్హం. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే అన్నదాతలు భూములు కోల్పోయే ప్రమాదముంది. అయితే రైతులకు ఏమేర పరిహారం అందుతుంది అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్ ట్రైన్ మార్గానికి ఇరువైపులా సర్వీసు రోడ్లు సైతం అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.

**తెలంగాణకు గేట్‌వేగా**

ఇంతవరకు శంషాబాద్ అంటే కేవలం ఓ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే. అయితే ఈ ప్రాంతం తెలంగాణ రవాణా వ్యవస్థకు కేంద్ర బిందువుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. విమానం, హైస్పీడ్ రైలు, మెట్రో, అంతర్జాతీయ స్థాయి బస్? టెర్మినల్? ఇలా అన్నిరకాలు రవాణాసౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రోడ్డు, మెట్రో, హైస్పీడ్? రైలు, విమానం వంటి రవాణా సౌకర్యాలు ఒకే చోట ఉండటం దేశంలో మరెక్కడా లేదు. ఇది పూర్తయితే ఈ ప్రాంతం భవిష్యత్? నగరాలకు ప్రణాళికలకు జాతీయ మోడల్?గా మారుతుంది. అయితే వాటి నిర్మాణ ప్రాంతాల్లోని రైతులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భూగర్భ జలాలు అట్టడుగుకు హైదరాబాద్ ప్రజలకు ట్యాంకర్లే దిక్కు!




ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్రంగా నీటి కరవు పీడిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని సాగు, తాగు నీటికే కాకుండా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రజలను కంటతడి పెట్టిస్తోంది. ఇటీవల హైదరాబాద్? మహానగరంలోని కూకట్‌పల్లికి చెందిన రమేష్, నాలుగేళ్ల కిందట తన ఇంటి నిర్మాణ సమయంలో ఒక బోర్‌వెల్ వేయించారు. 1,000 అడుగుల లోతులో వేయగా, మొదట్లో సమృద్ధిగా నీరు లభించింది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి అది ఎండిపోయింది. దాంతో, సమీపంలోనే ఆయన మరో బోర్‌వెల్‌ను 1,200 అడుగుల లోతు వరకు వేయించడానికి దాదాపు రూ.6 లక్షలు ఖర్చు చేశారు.

అల్విన్ కాలనీకి చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి ఇంటి నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో రెండు వేర్వేరు చోట్ల 1,000 అడుగుల లోతు వరకు బోర్లు వేసినా నీరు పడలేదు. దాదాపు రూ.10 లక్షలు నేల పాలయ్యాయి. ఇప్పుడు ఆయన మరో ప్రదేశంలో మరింత లోతుగా బోరు వేయడానికి ప్రయత్నిస్తున్నారు.

**పెరుగుతున్న నీటి బిల్లుల భారం**

మహానగరంలో వేసవిలో తరచూ నీటి ఎద్దడి ఎదురవడం సహజమే. కానీ, ఈ సంవత్సరం కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఎల్ నినో ప్రభావం కావచ్చు లేదా వర్షపాతం లోపం కావచ్చు. నగరం మాత్రం ప్రస్తుతం తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నగరవాసులు ఇప్పుడు పూర్తిగా వాటర్ బోర్డు సరఫరా చేసే నీరు, ప్రైవేట్ ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల నీటి బిల్లులు భారీగా పెరిగాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి.

**జల మండలి నుంచే 18 వేల ట్యాంకర్లు**

మహానగరంలో 60 శాతం బోరు బావులు వట్టిపోయాయి. మహానగర పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాలు మినహాయించి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లో భూగర్భ జలాలు దారుణ స్థితికి చేరుకున్నాయి. జులై మాసం మధ్యకి చేరుకున్నా కూడా జల మండలి నుంచి రోజుకు 18 వేల నీటి ట్యాంకర్లు బుక్ అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక ప్రైవేట్ ఈ సంఖ్యకు రెట్టింపు ట్యాంకర్లు సరఫరా చేస్తుండొచ్చని అంచనా.

**అడ్డగోలుగా బోర్‌వెల్స్ తవ్వకం!**

కోర్ అర్బన్? రీజియన్ (క్యూర్) పరిధిలో దాదాపు 30 లక్షల భవనాలు ఉంటాయని అంచనా. ప్రతి ఇంటి నిర్మాణ సమయంలో ఒక బోర్‌వెల్ వేస్తున్నారు. కొన్నాళ్లకు అది ఎండిపోతే మరొకటి వేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టాలు నామమాత్రంగా మిగిలాయి. అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలలో, సగటున 8.5 అంగుళాల వ్యాసం గల పెద్ద బోర్‌వెల్‌లను సుమారు 2 వేల అడుగుల లోతు వరకు తవ్వుతున్నారు.

**యజమానుల నుంచి ముడుపులు**

నగరవ్యాప్తంగా భారీ బోర్‌వెల్ డ్రిల్లింగ్ యంత్రాలు అనుమతులు లేకుండానే యథేచ్ఛగా పనిచేస్తున్నాయి. బోరు బావులు తవ్వుకునేందుకు అనుమతులను స్వయంగా అధికారులే ఇవ్వలేదని చెబుతున్నప్పటికీ, స్కై టవర్స్?ల్లో భారీ ఎత్తున బోర్లు వేస్తున్నారు. దీనికి తోడుగా బల్క్? కనెక్షన్‌ల కోసం జలమండలి నుంచి అనుమతులు పొందుతున్నారు. బోర్లు తవ్వుతున్న ఆయా యజమానుల నుంచి అధికారులు లంచాలు తీసుకుని, ఈ సమస్యను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.

**అస్తవ్యస్తమైన తాగునీటి సరఫరా**

జలమండలి తాగునీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కొన్ని ప్రాంతాలకు ఒక రోజు విడిచి ఒక రోజు నీరు అందుతుండగా, ఇతర కాలనీలకు రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా అవుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ప్రాంతాలలో, పెద్ద భవనాలకు ఎక్కువ సేపు నీరు అందుతుండగా, పక్కనే ఉన్న కాలనీలకు మూడు రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తోంది. ఇటీవల, ఆయా ప్రాంతాల నివాసితులు నిరసన చేస్తూ, నీటి ట్యాంకర్లను అడ్డుకున్నారు. నగరంలో చాలా మంది ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు రూ.కోట్లు దండుకుంటున్నారు. జంట జలాశయాల పరీవాహక ప్రాంతాలలోని శిఖం భూముల్లో అక్రమంగా బోర్లు తవ్వి, విచక్షణారహితంగా నీటిని తోడుతున్నారు. నగరానికి నీటి సరఫరా కోసం వారు వ్యవసాయ బోర్లను కూడా లీజుకు తీసుకుంటున్నారు.

**రోజుకు 500 ఎమ్‌జీడీల భూగర్భ జలం**

క్యూర్ పరిధిలోని మొత్తం 14.50 లక్షల నీటి కనెక్షన్‌లు ఉన్నయి. రోజువారీగా 550 మిలియన్ గ్యాలరీ పర్ డే (ఎమ్‌జీడీ) నీటిని సరఫరా చేస్తున్నారు. కానీ, రోజూ నగరానికి 1,876 మిలియన్ లీటర్లు అవసరమవుతోంది. ఇందులో సుమారు సుమారు 500 ఎమ్?జీడీల భూగర్భ జలాలను తోడుతున్నారు. నగరంలో ప్రస్తుతం 30 లక్షలకు పైగా బోర్లు వినియోగంలో ఉన్నాయి. కేవలం జలమండలి నుంచే రోజూ 18,500 ట్యాంకర్ల సరఫరా చేస్తున్నారు.

## ఫ్లైఓవర్ల కింద విద్యుత్ ఉప కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి

సర్కిళ్లలో ఇప్పటికే సుమారు 450 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. నగర శివార్లలో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి స్థల కొరత లేనప్పటికీ, ప్రధాన నగరంలో ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో మాత్రం తీవ్రమైన కొరత ఉంది. ఈ నేపథ్యంలో, స్థలాలు లేని ప్రాంతాల్లోని ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడానికి జీహెచ్?ఎమ్?సీ కూడా అంగీకరించిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ టీజీఎస్?పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, డైరెక్టర్ వి. శివాజీలు జీహెచ్?ఎమ్?సీతో రెండు రోజుల కిందట జరిపిన చర్చలు జరిపారు. ఈ మేరకు పది ప్రాంతాల్లోని ఫ్లైఓవర్ల కింద స్థలాన్ని కేటాయించేందుకు ఈ ఒప్పందం కుదిరింది.

మిగితా వాటి కోసం సన్నాహాలు : డిమాండ్‌కు అనుగుణంగా ముందుగా కొండాపూర్ ఫ్లైఓవర్ కింద 2 నుంచి 3 పిల్లర్ల మధ్య ఒక సబ్‌స్టేషన్‌ను, అలాగే అదే వరసలో 59 నుంచి 61 మధ్య పిల్లర్ల మధ్యలో మరొక సబ్‌స్టేషన్‌ను నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. నల్లగండ్లలో నిర్మించేందుకు మంజూరు చేసిన సబ్‌స్టేషన్‌ను ఇప్పుడు గచ్చిబౌలి ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో ఏడు సబ్‌స్టేషన్ల కోసం స్థలాలను గుర్తించే పనిలో ఇంజినీర్లు ప్రస్తుతం ఆపరేషన్స్ సర్కిల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నారు.

**భద్రత సంగతి ఏమిటి**

వీటిని ఇండోర్ సబ్‌స్టేషన్ల తరహాలోనే నిర్మించనున్నారు. అలాగే వీటిలో 12.5 మెగా వోల్ట్ ఆంపియర్ (ఎంవీఏ) నుంచి 16 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తారు. ఒక్కో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు ఖర్చు కావొచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే, రహదారి మధ్యలో ప్రజలకు అత్యంత సమీపంలో ఏర్పాటు కానున్న వీటి నుంచి భద్రత గురించి కూడా ఓ అధికారి వివరించారు. ప్రస్తుతం అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, డ్రై టైప్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా లేక ఆయిల్ నింపిన వెట్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలా అనే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వి. శివాజీ తెలిపారు.

## వచ్చేస్తోంది బుల్లెట్ ట్రైన్..

భారతదేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సేవలు 2027 ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (ఎంఏహెచ్ఎస్ఆర్) కారిడార్‌లో భాగంగా సూరత్-బిలిమోరా మధ్య తొలి సర్వీసును నడపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గం దేశంలోనే మొట్టమొదటి హై-స్పీడ్ రైలు మార్గంగా నిలవనుంది. 508 కిలోమీటర్ల పొడవైన ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌ను దశలవారీగా ప్రారంభిస్తారు. సూరత్-బిలిమోరా సెక్షన్ ప్రారంభమైన తర్వాత, మిగిలిన మార్గాలైన వాపి-సూరత్, వాపి-అహ్మదాబాద్, అహ్మదాబాద్-థానే, చివరగా పూర్తిస్థాయిలో అహ్మదాబాద్-ముంబై మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు పనులు ఇప్పటికే దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునేందుకు నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు రెండు ఆర్థిక రాజధానుల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, కారిడార్ వెంబడి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రణాళికలను కూడా వైష్ణవ్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా మూడు కొత్త బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. పుణె-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు మార్గాలు ఇందులో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు దక్షిణాది రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచుతాయి. వీటితో పాటు హైదరాబాద్-ముంబై మధ్య కూడా మరో హై-స్పీడ్ రైలు మార్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరానికి మూడు హై-స్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్లను కేటాయించారు. ఇవి నగరం రూపురేఖలను పూర్తిగా మారుస్తాయి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ నెట్‌వర్క్ తెలంగాణలోని అనేక జిల్లాల మీదుగా ప్రయాణిస్తూ, రాష్ట్రంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇదే సమయంలో 'నవ్-నిర్మాణ్' కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 261 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట్, హైటెక్ సిటీ వంటి కీలక స్టేషన్లను ఈ పథకం కింద ఆధునికీకరిస్తున్నట్లు ఆయన వివరించారు.

## కరవు సమస్యను జఠిలం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు. నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.

**ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు**

బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు.

## వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

కానుంది. అయితే రైతులు ఎలాంటి సలహాలు, సూచనలు, ముందు చూపు పాటించకుండా దీర్ఘకాలిక పంటలు వేస్తే ఏదో ఒక దశలో ఎల్?నినో కారణంగా నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకోసం తక్కువ కాలంలోనే పండేవి పండించడం మంచిది. అవి టమాట, కాకర, బెండ, సోర, బీర, గోరుచిక్కుడు, ఆకుకూరలు పండించాలి.

**ఆయిల్‌పామ్‌కు మంచి రోజులొచ్చాయి**

ప్రస్తుతం నూనెకు ఉన్న డిమాండ్ కారణంగా ఆయిల్ పామ్ సేద్యం పెరగాల్సిన అవసరముంది. ఖమ్మంలో 43 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా 14,500 ఎకరాల్లో పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం రైతులకు రాయితీ కల్పిస్తున్నారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు, మేం ఇటీవల ప్రజలకు 3,500 విత్తన పొట్లాలను పంపిణీ చేశాం. బీరకాయ, దొండకాయ, కాకరకాయ వంటి పంటల కోసం పాదుల ఆధారిత సాగు విధానాన్ని (ట్రెల్లిస్) ఏర్పాటు చేసుకునే రైతులకు మేం రాయితీలను అందిస్తున్నాం. ఒక ఎకరం విస్తీర్ణంలో ఈ విధానాన్ని ఏర్పాటు చేయడానికి రూ.2 లక్షల ఖర్చు అవుతుంది. దీనిపై రూ.1 లక్ష రాయితీ వర్తిస్తుంది. అలాగే బిందు సేద్యం పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం రాయితీతో సరఫరా చేస్తున్నాం. త్వరలో కూరగాయల రైతులకు 50 శాతం రాయితీతో ప్లాస్టిక్ క్రేట్‌లను కూడా పంపిణీ చేయనున్నాం

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జూలై 2026

# సంపాదకీయం

## అర్ధ సత్యాల ఆర్థికశాస్త్రం మీద మార్క్సు విమర్శ!

'పెరిగిన ఇళ్ళ అమ్మకాలు'/ 'విద్యుత్తు వాహనాల విక్రయాలు 3 లక్షలు దాటొచ్చు' / 'పెంపుడు కుక్కల ఆహారం మార్కెట్లోకి విడుదల'/ '110 కోట్ల భారీ బడ్జెట్టు సినిమా'/ 'ఒక్క మే నెలలోనే 700 కోట్ల డాలర్ల విలువ గల చమురు దిగుమతులు'. ఈ వార్తల్లో వున్న ఇళ్ళూ, వాహనాలూ, కుక్కల ఆహారమూ, సినిమా, చమురూ--అన్నీ 'సరుకులే!'. వీటిని అమ్మితే వచ్చేది 'డబ్బు'. పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రం అంతా సరుకులూ--డబ్బూ చుట్టే తిరుగుతుంది. కానీ, ఆర్థిక శాస్త్రవేత్తలు కొందరు వాటి గురించి తప్పుగానూ, కొందరు అరకొరగానూ అర్థం చేసుకుని పెద్ద పెద్ద గ్రంథాలు రాశారు. ఆ గ్రంథాలలో ఉన్న శాస్త్రాన్ని 'రాజకీయ అర్థ శాస్త్రం' ('పొలిటికల్ ఎకానమీ') అనడం 17వ శతాబ్దంలో మొదలై, దాదాపు 250 ఏళ్ళ తర్వాత, 'ఆర్థిక శాస్త్రం' ('ఎకనామిక్స్') అనే పేరు స్థిరపడింది. ఆర్థిక శాస్త్రం అన్నా 'అర్థ శాస్త్రం' అన్నా ఒకటే! ఈ రాజకీయ ఆర్థిక శాస్త్రం, 19వ శతాబ్దంలో మార్క్సు రంగప్రవేశం చేసేవరకూ, అనేక పరిమితులతో, చాలా సార్లు తప్పులతో ఉండేది. అందుకే మార్క్సు, 'రాజకీయ అర్థశాస్త్రం మీద విమర్శకు ఒక చేర్పు' అని 1859లో రాశాడు. మార్క్సూ ఎంగెల్సుల రచనలు అనేకం తెలుగులోకి వచ్చాయి గానీ, ఈ రచన మాత్రం ఇప్పుడే అనువాద రూపంలో మనకు అందుబాటులోకి వచ్చింది. అంటే, తెలుగునాట కమ్యూనిస్టు పార్టీ అంటూ మొదలైన 100 సంవత్సరాల తర్వాత ఎ.గాంధీ ద్వారా అందింది. దీనికి గాంధీ క్లుప్తంగా పెట్టిన పేరు: 'కార్ల్ మార్క్స్ 1859 అర్థ శాస్త్ర విమర్శ'. జర్నలిస్టుగా, అనువాదకుడిగా, పీకాక్ క్లాసిక్స్ ప్రచురణల ఎడిటర్‌గా, ఎ.గాంధీ చాలా మందికి తెలుసుననుకుంటున్నాను. 77 ఏళ్ళ వయసులో, కంటిచూపు సమస్య తీవ్రంగా ఉన్నా, ఎంతో శ్రమపడి, గాంధీ ఈ అనువాదాన్ని తీసుకొచ్చారు. ఈ పుస్తకంలో, మార్క్సు రాసిన మొట్టమొదటి వాక్యం: "మొదటి చూపుకి, పెట్టుబడిదారీ సమాజ సంపద అపారమైన సరుకుల పోగులా కనిపిస్తుంది. ఆ సంపదని కొలిచే యూనిట్ ఒక సరుకు." పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రం మీద మార్క్సు చేసిన పరిశోధన అంతా ఈ సరుకు గురించీ, డబ్బు గురించీ మొదలవుతుంది. మార్క్సు ఈ పుస్తకంలో, క్రీస్తు పూర్వం నాటి అరిస్టాటిల్ నించీ మొదలు పెట్టి, తన కంటే కొద్దికాలం ముందు వరకూ ఉండిన ఆర్థిక శాస్త్రవేత్తల రచనలను, అనేక డజన్ల రచనలను, విమర్శనాత్మకంగా పరిశీలించాడు. ఈ పుస్తకంలో ప్రధానమైన విషయాల్ని చాలా క్లుప్తంగా ఇలా చెప్పవచ్చు. (1) సరుకుకి రెండు లక్షణాలుంటాయి. ఒకటి-- ఉపయోగపు విలువ; ఇంకోటి మారకం విలువ. ప్రతీ సరుకు ఏదో ఒక ఉపయోగాన్ని ఇస్తుంది. అది దాని ఉపయోగపు విలువ. ప్రతీ సరుకూ ఇంకో సరుకుతో మారుతుంది. ఒక సరుకుని ఇచ్చి ఇంకో సరుకుని తీసుకోగలం. దానికి కారణం, ప్రతీ సరుకులోనూ ఉండే మారకం విలువ. సరుకులు మారకం అవుతున్నాయంటే, వాటి మధ్య 'విలువ' అనే సమాన లక్షణం ఉందని అర్థం. (2) మారకం విలువ అంటే, ఒక సరుకు తయారు చేయడానికి పట్టిన శ్రమ కాలం. విలువ అంటే శ్రమే. (3) విలువకి ఉన్న జనరల్ రూపం 'డబ్బు'. ప్రపంచ ధనంగా ఉన్న బంగారం కూడా ఒక సరుకే. బంగారాన్ని తయారు చెయ్యడానికి పట్టే శ్రమ కాలమే దాని మారకం విలువ. (4) మార్క్సు పూర్వపు ఆర్థికవేత్తల పొరపాటు దృష్టిలో, వస్తువులకు, వాటి శరీర ధర్మాలు ఎలా ఉంటాయో, 'విలువ' కూడా అంతే సహజంగా ఉంటుంది. అరిస్టాటిల్ వంటి మేధావి కూడా, రెండు వస్తువుల మధ్య 'విలువ' అనే సమాన లక్షణం ఉండబట్టే, అవి మారకం అవుతాయని అస్పష్టంగానైనా గ్రహించాడు గానీ, విలువ అంటే, 'శ్రమే' అనే విషయాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయాడు. (5) మారకాలలోకి వెళ్ళని వస్తువులు కూడా శ్రమలతో తయారైనప్పటికీ, విలువలు లేకుండా ఉంటాయి. ఎందుకంటే, ఆ వస్తువుల్ని తయారు చేసిన మనుషులు, వాటిని తామే ఉపయోగించుకుంటారు గానీ, ఇతరులతో మారకం చేసుకోరు. (6) డబ్బు అనేది, సరుకు విలువకి ఒక జనరల్ రూపం. అందుచేత, అది విలువ కొలతగా కూడా ఉంటుంది. దానికి వేరు వేరు దేశాలలో, వేరు వేరు పేర్లు ఉంటాయి. పేర్లు వేరైనా, దేశాల మధ్య జరిగే సరుకుల మారకాల సంబంధాలన్నీ డబ్బు సంబంధాలే. (7) ఈ పుస్తకం లోనే ఒకచోట మార్క్సు అన్నట్టు: "ఒకరితో ఒకరికున్న ఈ (పెట్టుబడిదారీ) ప్రపంచ జీవుల సంబంధాలు, మౌలికంగా సరుకు యజమానుల మధ్య ఉండే సంబంధాలే తప్ప వేరు కావు. సరుకులు మత, రాజకీయ, జాతీయ, భాషాపరమైన అడ్డంకుల్ని పట్టించుకోవు. ధరే వాటి సార్వత్రిక భాష. డబ్బే వాటి బంధం....(సరుకుల యజమానుల ప్రకారం) ఈ యావత్తు ప్రపంచం కలిసిపోయేది, మార్కెట్టులోనే, అంటే, ప్రపంచ మార్కెట్టులోనే!" ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన కొన్ని పదాల్నీ, ఇంగ్లీషులో ఉన్న పెద్ద పెద్ద వాక్యాల్నీ తెలుగులోకి తేలికైన పద్ధతిలో తేవడం చాలా కష్టమైన పని! కొత్త కోణంలో, ఆర్థిక విషయాల్ని చెప్పే ఈ పుస్తకాన్ని కొన్ని ఫుట్ నోట్లతో, వివరణలతో ఇచ్చివుంటే, ఎక్కువ మంది పాఠకులకు తేలికయ్యేది.

# ఉమ్మడి పౌర ప్రవర్తన




'ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకూ, పూలిమ్మనీ రెమ్మరెమ్మకూ; ఎంత తొందరలే హరి పూజకు, పొద్దుపొడవకముందె పూలిమ్మనీ'-- అంటూ ఆశ్చర్యపోతారు దేవులపల్లి కృష్ణ శాస్త్రి ఓ సినీగీతంలో! నిజమే, పూలిమ్మని రెమ్మరెమ్మనూ ఎవరు శాసించారు, ఏ చట్టం కొట్టి చెప్పింది? సృష్టిలోని సకలజీవులూ ఒకరికొకరు సహకరించుకుంటూ, ఒకరినొకరు గౌరవించుకుంటూ ఉమ్మడిగా సుఖజీవనం సాగించడానికి ప్రకృతి చేసిన ఏర్పాట్లలో ఒకటి కదా అది! పట్టిచూస్తే తప్ప అర్థం కాని, మన అవగాహనకు అందని ప్రకృతి విశాల ప్రణాళికలో అది భాగం కదా! బుర్రలేదనుకునే పక్షీ, పశువూ, చెట్టూ, పుట్టా, రాయీ, రప్పా సైతం ప్రాకృతిక న్యాయంలో భాగమైనప్పుడు బుర్ర ఉందనుకునే మనిషి ఎందుకు కాడు?! సంస్కృతీ, నాగరికతా మార్గంలో వేల సంవత్సరాల ప్రస్థానం తర్వాత, ఇప్పటికైనా అయ్యాడా? అందులో ప్రకృతి ప్రణాళికకు పెడగా పడిన అడుగులెన్ని! జీవం మనిషిగా ఎదిగిన మొదట్లో చట్టాలు లేవు; మనుగడలో భాగంగా సాటి మనిషితో జతకట్టాడు, గుంపుగా ఎదిగాడు, అనేక గుంపులతో కలసి సామరస్యంగా సహజీవనం చేసే స్థాయికి చేరాడు. తన అస్తిత్వంలో ఎక్కువకాలం అలిఖిత శాసనాలే మనిషిని నడిపించాయి; మంచీ, మర్యాదా మప్పాయి; నీతీ, రీతీ నేర్పాయి; సభ్యత, శుభ్రత అలవరచాయి. అయినా ఇప్పటికీ ఆ ప్రక్రియ పూర్తి కాలేదు. అవినీతి, అసభ్యత, అక్రమాల అధఃపాతాళపు లోతులు చూస్తూనే ఉన్నాడు. ప్రకృతిమార్గం నుంచి తప్పుకుని సృష్టికి ప్రతిసృష్టి చేసే ప్రావీణ్యం విర్రవీగడమే అందుకు కారణమా?!

మానవ జనావాసాలు గుంపు దశనుంచి నగరాలుగా ఎదిగే క్రమంలో లిఖిత శాసనాలు వచ్చాయి. అయిదువేల సంవత్సరాల క్రితం ప్రాచీన సుమేరు నాగరికతా కాలంలో తెచ్చిన 'ఉర్--నమ్ము' అనే శిక్షాస్మృతిని తొలి స్మృతిగా చెబుతారు. ఆ తర్వాత క్రీ.పూ. 1750లో, బాబిలోనియా పాలకుడు హమ్మురాబి పేరిట శిక్షాస్మృతి వచ్చింది. ఆ తర్వాత క్రీ.పూ. 451లో 'లా ఆఫ్ ట్వెల్వ్ టేబుల్స్' పేరిట రోమన్ చట్టాలు వచ్చాయి. వాటిని క్రోడీకరిస్తూ క్రీ.శ. 529లో జెస్టినియన్ శిక్షాస్మృతిని తెచ్చారు. ఆధునిక పౌరచట్టాలనూ, వ్యవస్థలనూ అదే ప్రభావితం చేసిందంటారు. మన దగ్గర క్రీ.పూ. 400లో అర్థశాస్త్రం, ఆ తర్వాత మనుస్మృతితో సహా వివిధ స్మృతులు వచ్చి మానవ ప్రవర్తనను కట్టడి చేయడానికి ప్రయత్నించాయి. కులమతవర్గ భేదాలను దాటుకుంటూ ప్రజాస్వామ్యం దిశగా అడుగువేస్తున్న వర్తమానంలో ఈ ప్రాచీన స్మృతులు మంచి--చెడుల కలబోతగా కనిపించ డంలో ఆశ్చర్యం లేదు. క్రీస్తుశక ప్రారంభంలో మౌర్యచక్రవర్తి అశోకుడు 'ధర్మస్తంభా'ల పేరిట దేశమంతటా స్థాపించిన లిఖిత శిలాస్తంభాలు జంతుబలుల నిషేధంతో సహా ఆయా విధినిషేధాలను శాసిస్తూనే; సత్కార్యాలను, దయను, దాతృత్వాన్ని, సత్యనిష్ఠను, పరిశుద్ధతను బోధించాయి; క్రౌర్యాన్ని, కోపాన్ని, గర్వాన్ని విడిచిపెట్టమనీ; అన్ని మతా లను, పంథాలను గౌరవించమనీ చెప్పాయి. మనిషి ప్రవర్తనను చట్టాలూ, శిక్షలతోనే కాదు; తగిన హితబోధతో మానసిక పరివర్తన ద్వారా కూడా కట్టడి చేసే ప్రయత్నం ముందునుంచీ జమిలిగా సాగింది. ప్రభుత్వాలు చట్టాలు, శిక్షలతో చేయబోయిందే -- వేదాలూ, కావ్యేతిహాసాలు సహా ప్రపంచ వాఙ్మయమంతా హితబోధతో చేయబోయింది. అందుకే ప్రత్యేకించి కావ్యాలను కాంతాసమ్మితాలన్నారు. 'భగవంతుడు ఆకలిచావును విధించలేదు, తిండి ఉన్నవాడు కూడా చావక తప్పదు; తనకున్నదాన్ని ఇతరులతో పంచుకునేవాడు ఎప్పటికీ అణ గారడు; దాతృత్వం లేనివాడు ఒంటరి అయిపోతా'డంటుంది ఋగ్వేదం. దయ, ధర్మం లేని కొంప కొంపే కాదంటుంది. విజ్ఞతా, వినయాలే తప్ప అహంకారం, ధిక్కారం పని చేయవని మహాభారతంలోని యక్షప్రశ్నల ఘట్టం చెబుతుంది. ఒక యక్షుడికి చెందిన చెరువులో నీళ్ళు తాగబోయి, అతని ప్రశ్నలకు జవాబు చెప్పడానికి నిరాకరించి, ధిక్కరించి తన నలుగురు సోదరులూ స్పృహ కోల్పోయినప్పుడు ధర్మరాజు వినమ్రంగా జవాబు చెప్పి సోదరులను బతికించుకుంటాడు. కనుక చట్టాలకూ, హితబోధకూ మధ్య సమతూకం తప్పనిసరి. ఏది ఎక్కువైనా సత్ప్రవర్తన గల్లంతవుతుంది. చట్టాలే సర్వస్వ మనుకుంటే వాటి ఉల్లంఘనా సర్వసామాన్యమవుతుంది. ఉమ్మడి పౌరస్మృతులతో పాటు హితమార్గంలో ఉమ్మడి పౌర ప్రవర్తనను తీర్చిదిద్దడమూ అంతే అవసరం.

# ప్రవాసులకు ప్రమాద ఘంటికలు!



అమెరికాలో హెచ్1బీ వీసాలపై ఉన్నవారికి, గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే వారికీ రానున్నకాలంలో మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. హెచ్1బీ ప్రాసెసింగ్‌లో అనుసరించాల్సిన నిబంధనల విషయంలో నియామక సంస్థలు చూసీచూడనట్లు పోతుండడం, గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసేటప్పుడు అడ్డదారులు తొక్కడం.. వంటి వాటిని ట్రంప్ సర్కారు తీవ్రంగా పరిగణిస్తోంది. ఇలాంటి పనుల ద్వారా స్థానిక అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలను విదేశాల నుంచి వచ్చిన వారికి కట్టబెడుతున్నారంటూ అధికారులు ఆ దిశగా దర్యాప్తు ప్రారంభించారు. నిబంధనలను ఉల్లంఘించాయంటూ పలు సంస్థలకు ఇటీవల తాఖీదులు కూడా జారీ చేశారు.

'కష్టించి పనిచేసే అమెరికన్లు పొందగల ఉద్యోగావకాశాలను, సంస్థల మాయాజాలం వల్ల కోల్పోకుండా చూడడమే తమ లక్ష్యం'గా ట్రంప్ సర్కారు ప్రకటించుకుంది. హెచ్1బీ వీసాలు, గ్రీన్‌కార్డ్ పొందడానికి పాటించాల్సిన (్ౖరజు=వీ--ౢతీశీస్త్రతీఖుఎ జుశ్రీవష్తీశీఅఅష =వజఅవష మీఖుఖుస్త్రవఎవత్) నిబంధనల విషయంలో అధికారులు ఇప్పుడు గట్టిగా దృష్టి సారించారు. అమెరికాలోని కంపెనీలు అత్యున్నత వృత్తి నైపుణ్యాలు కలిగిన విదేశీయులను మూడేళ్ల వ్యవధి కోసం కొన్ని ప్రత్యేక ఉద్యోగాలలోకి నియమించుకోవడానికి హెచ్1బీ వీసా వీలుకల్పిస్తుంది. మూడేళ్ల తర్వాత ఈ ఉద్యోగుల నియామకాలను ఆరేళ్లకు పొడిగించవచ్చు. అయితే, హెచ్1బీ విషయంలో ఆయా సంస్థలు లేబర్ కండిషన్ అప్లికేషన్ (ౌజూ)ను బహిరంగంగా ప్రకటించాల్సి ఉంటుంది. దీనిద్వారా హెచ్1బీ ఉద్యోగులకు ఎంత వేతనం చెల్లించాలనుకుంటున్నదీ తమ సంస్థల ప్రాంగణాలలో ఇతర కార్మికులందరికీ తెలిసేలాగా ప్రదర్శించాల్సి ఉంటుంది. అయితే ఉద్యోగుల నియామకం కోసం ఏజెన్సీలను ఆశ్రయించడంలో హెచ్1బీ ప్రోగ్రాం దుర్వినియోగమవుతున్నట్లు ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ వేతనాలు ఇస్తున్నట్లుగా కూడా ప్రభుత్వం పేర్కొంది.

ఇక, హెచ్1బీ మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాలో శాశ్వత నివాసార్హత పొందే గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సందర్భాలలో, వారిని స్పాన్సర్ చేసే నియామక సంస్థ మరిన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ఏ ఉద్యోగాల కోసం అయితే విదేశీయులను తీసుకోబోతున్నారో, వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేసి, తద్వారా అర్హత గల అమెరికన్లు ఆ ఉద్యోగంలో చేరడానికి ఇష్టపడడం లేదని, దరఖాస్తు చేయలేదని నిరూపించుకోవాలి. అందుకోసం ప్రధాన పత్రికలలో వరుసగా రెండు ఆదివారాలపాటు ప్రకటన ఇవ్వాలి, పనిస్థలంలో కనీసం 10 రోజులపాటు ఆ ఉద్యోగాల గురించి నోటీస్ బోర్డులో ఉంచాలి. ప్రభుత్వం అనుమతించిన విధానాలలో అనగా జాబ్ మేళాలు, కంపెనీ వెబ్‌సైట్, ట్రేడ్ జర్నల్స్ ద్వారా కూడా ప్రకటించాలి. ఆ తర్వాత కనీసం 30 రోజులపాటు నిరీక్షించి, 'ఆ ఉద్యోగాల కోసం స్థానిక అమెరికన్లు రావడం లేదు' అని స్పష్టంగా రుజువుచేయాల్సి ఉంటుంది. ఆ తరువాత మాత్రమే లేబర్ సర్టిఫికేషన్ అప్లికేషన్ (ౌజూ) ద్వారా గ్రీన్‌కార్డు కోసం ప్రభుత్వాన్ని సంప్రదించాలి.

అయితే, అనేక కంపెనీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని, అంతగా ఆదరణలేని పత్రికలలో నామమాత్రంగా ప్రకటనలు వేసి వాటితో ఎల్‌సీఏలకు దరఖాస్తు చేయడం, నిబంధనల అమలులో అడ్డదారులు వెతుక్కోవడం వంటివి చేస్తున్నారని ట్రంప్ ప్రభుత్వం ఆరోపణ. ఈ వ్యవహారాలన్నింటిపై ఇప్పుడు సమగ్ర దర్యాప్తు చేయబోతున్నారు.

హెచ్1బీ లేదా గ్రీన్‌కార్డులు పొందడంలో ఇలాంటి వ్యవహారాలను తీవ్రంగా పరిగణిస్తున్న ట్రంప్ ప్రభుత్వం, వాటిని దేశభద్రతతో ముడిపెట్టడానికి సైతం ప్రయత్నిస్తోంది. ఈ అవకతవకలు దేశంలో హింస పెచ్చరిల్లడానికి కారణం అవుతున్నాయని, ఈ వీసా ప్రక్రియల ఉల్లంఘనలు మానవ అక్రమ రవాణాకు దారితీస్తున్నాయని, విదేశాల నుంచి ఉద్యోగాల పేరుతో వస్తున్నవాళ్లు కార్టెల్స్, మాఫియా ముఠాలలో భాగస్వాములు అవుతున్నారని దాని ఆరోపణ. ఈ వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు అనేది అమెరికాను తిరిగి సురక్షిత దేశంగా తయారు చేయడానికి ఉద్దేశించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే డజన్లకొద్దీ సంస్థలకు తాఖీదులు పంపినట్లుగా లేబర్ డిపార్ట్మెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటించారు. నోటీసులు అందుకున్న వాటిలో కాగ్నిజెంట్, విరాట్ సొల్యూషన్స్, ఓక్ టెక్నాలజీస్, గౌరా టెక్ వంటి అనేక సంస్థలున్నాయి. 'ఇలా అక్రమంగా ఉద్యోగాలు పొందుతున్నవారు వైద్య సంస్థలు, వైద్యుల ఆఫీసులలో కీలక స్థానాలలో ఉంటూ అమెరికన్ సమాజానికి ప్రమాదకరంగా తయారవుతున్నార'ని ఆయన ఆరోపణ.

సంస్థలు నిబంధనలను ఉల్లంఘించకపోయినా, ఉన్న లొసుగులను కొంత వాడుకుంటున్నాయనేది వాస్తవం. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే.. మొత్తంగా అమెరికన్ జాబ్ మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంటుంది. వీసా కావాలంటే భారీ రుసుము చెల్లించి తీరాలన్న ట్రంప్ ప్రభుత్వం నిబంధన కోర్టులో చెల్లకుండాపోయింది. ఆ అసహనంతోనే ఇతర దేశాల నుంచి వచ్చి అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులపై ట్రంప్ సర్కారు కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తోందనుకోవాలి. 'అమెరికా ఫస్ట్' నినాదమూ, ఇక్కడి ఉద్యోగాలన్నీ స్థానిక అమెరికన్లకే దక్కాలన్న వాదనా కలగలసి ఈ దర్యాప్తుల రూపం దాల్చాయి. సర్కారు చెబుతున్న కారణాల్లో కొన్ని భిన్నమైనవీ ఉన్నాయి. ఈ ముసుగులో వేతన చోరీ జరుగుతోందనేది ప్రధాన ఆరోపణ. ప్రాజెక్టుల మధ్యలో ఉండే విరామ కాలానికి హెచ్1బీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించకుండా కూర్చోబెడుతూ 'అన్‌పెయిడ్ బెంచింగ్' చేస్తున్నారని కూడా ఆరోపిస్తున్నారు. హెచ్1బీ ప్రాసెసింగ్ ఫీజులు చెల్లించడం కోసం, ఉద్యోగుల నుంచి సెక్యూరిటీ డిపాజిట్ల వంటివి డిమాండ్ చేసే అక్రమాలు కూడా జరుగుతున్నాయట. థర్డ్ పార్టీ ప్లేస్‌మెంట్ ఏజన్సీల ద్వారా కంపెనీలు హెచ్1బీ ఉద్యోగులను తీసుకుంటున్నందువల్ల ఉద్యోగి--సంస్థ మధ్య ఉండాల్సిన బంధాన్ని కూడా స్పష్టంగా పాటించడం లేదని సర్కారు అంటోంది. ఈ వ్యవహారాలన్నింటిపై నిశిత పరిశీలన జరిగి, లోపాలు బయటపడితే ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలు ప్లేస్‌మెంట్ కంపెనీల మనుగడపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. ట్రంప్ సర్కారు అనుసరిస్తున్న దర్యాప్తు విధానాలను బట్టి, హెచ్1బీ వీసాలు, ఆ కాలపరిమితి మేర ఉద్యోగ నియమకాలు పొందేవారికి పెద్ద ప్రమాదం ఉండకపోవచ్చు. కానీ, గ్రీన్‌కార్డు కూడా పొందాలని అనుకునేవారికి మాత్రం చిక్కులు తప్పకపోవచ్చు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జూలై 2026

# అందరి చూపు ఆకాశం వైపే...ఒక్కచినుకైనా నెలకు తాకబోతుందా..

## వర్షం పడకపోతుందా అని రైతు గుండెల్లో అదే ఆందోళన..
## దొబూచులాడుతున్న మేఘాలు..
## ఆందోళనలో అన్నదాతలు..





**నవగీతం,భీంగల్** : ఖరీఫ్ సీజన్ ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నా భీంగల్ మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఒక్క మోస్తరు వర్షం కూడా కురవకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. సాధారణంగా ఈ సమయా నికి పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాల్సి ఉండగా, ప్రస్తుతం ఎండిన నేలలు, వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులే కనిపిస్తున్నారు. వరుణ దేవుడి కరుణ కోసం రైతులు రోజూ ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ సీజన్లో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, వరి, కంది తదితర పంటలు సాగు చేసేందుకు రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేశారు. కొందరు రైతులు ప్రైవేట్అప్పులు చేసి, మరికొందరు బ్యాంకుల నుంచి రుణాలు తీసు కుని పెట్టుబడులు పెట్టారు. ప్రారంభంలో ఒకటి,రెండు సార్లు చిరుజల్లులు కురవడంతో ఆశలు చిగురించి విత్తనాలు వేశా రు.అయితే ఆ తర్వాత వర్షాలు పూర్తిగా ముఖం దాటేయ డంతో నేలలో తేమ లేక విత్తనాలు మొలకెత్తకపోవడం,మొలకెత్తిన పంటలు ఎండిపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. భీమ్ గల్ ప్రాంతంలో ఎక్కువ శాతం వ్యవసా యం పూర్తిగా వర్షాధారంగానే సాగుతుంది. చెరువులు, కుంటలు, వాగుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భజలాలు కూడా తగ్గుముఖం పట్టడంతో బోర్వెల్లపై ఆధారపడే పరిస్థితి లేదు. దీంతో ప్రత్యామ్నాయంగా సాగునీరు అందించే అవకాశం కూడా రైతులకు లేకుండా పోతోంది. ఇప్పటికే పగటి ఉష్ణోగ్రతలు 35 నుంచి 38 డిగ్రీల వరకు నమోదవుతుండటంతో నేలలోని తేమ వేగంగా ఆవిరైపోతోంది. వర్షం ఆలస్యమైతే రెండోసారి విత్తనాలు వేయాల్సిన పరిస్థితి వస్తుందని, దీనివల్ల పెట్టుబడి మరింత పెరిగి ఆర్థికంగా తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులపై ఆధారపడే కూలీల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. పొలాల్లో పనులు లేకపోవడంతో ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు నెలకొంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పశువులకు మేత కొరత ఏర్పడే ప్రమాదం కూడా రైతులనుకలవరపెడుతోంది. వాతావరణంలో మేఘాలు కనిపిస్తున్నప్పటికీ వర్షం కురవకపోవడం, ఎల్నీనో ప్రభావంతో వర్షపాతం అస్థిరంగా ఉండడం రైతుల్లో మరింత అందోళన కలిగిస్తోంది. మరో వారం రోజుల్లో మంచి వర్షాలు కురవకపోతే ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు. అవసరమైతే ప్రభుత్వం ప్రత్యేక సహాయ చర్యలు ప్రకటించి, విత్తనాల రాయితీ, పంట బీమా, పంట నష్టపరిహారం వంటి అంశాల్లో రైతులను ఆదుకోవాలని బాగుంటేనే దేశం కోరుతున్నారు. “అన్నదాత బాగుంటుంది... ఒక్క మంచి వర్షం కురిస్తేనే రైతు ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది. మేఘమా.... కరుణించుమా!” అంటూ భీంగల్ ప్రాంత రైతులు వరుణ దేవుడిని వేడుకుంటున్నారు..

# కమ్మర్ పల్లి లో చిరుత పులి మృతి కలకలం

## చిరుత పులి కళేబరం లభ్యం..

**నవగీతం,భీంగల్** :కమ్మర్ పల్లి లో చిరుత కళేబరం ఘటన కలకలం రేపింది. ఇటీవల రేంజ్ పరిధిలో తిరుగుతున్న చిరుత మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రస్తుతం రేంజ్లో చర్చ నీయాంశమైంది. కమ్మర్ పల్లి రేంజ్ పరిధిలో భీంగల్ మండలం తాళ్లపల్లి అటవీ ప్రాంతంలో చిరుత కళేబరం లభ్యమైంది. పక్క సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ అధికారులు ఈ ప్రాంతాల్లో తవ్వకాలు జరిపి చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. తన గొర్రెను చంపిందనే కోపంతో గొర్రెల కాపరి విషం పెట్టి చిరుతను చంపినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గొర్రెల కాపరిపై వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు తమ రేంజ్ పరిధిలో భయభ్రాంతులకు గురి చేసిన చిరుత చివరికి కళేబరంగా మారడంపై సర్వత్రా చర్చనీ యాంశమైంది. ప్రస్తుతం టాస్క్ ఫోర్స్, అటవీశాఖాధికారులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. సదరు గొర్రెల కాపరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లుగా సమాచారం. అయితే ఈ ఘటనఇరవై రోజుల కిందటే జరిగినట్లుగా సమాచారం.

**పోలీసుల అదుపులో నిందితుడు..?**

కమ్మర్ పల్లి రేంజ్ పరిధిలో చిరుతపులి మృతి చెందిన ఘటనలో కీలక పురోగతి లభించినట్లు తెలిసింది. చిరుతను ఎరవేసి చంపినట్లు భావిస్తున్న ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా సమాచారం. కళేబరాన్ని పూడ్చిపెట్టిన స్థలాన్ని నిందితుడు అధికారులకు వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు భీమ్ గల్ మండలం తాళ్లపల్లి అటవీ ప్రాంతంలోని సదరు స్థలంలో గొయ్యి తీసి తవ్వగా.. చిరుత కళేబరం బయటపడినట్లు తెలిసింది. మొదట్లో ఇది పెద్దపులి కావచ్చునే అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, తవ్వకాల్లో లభ్యమైంది పెద్దపులి కాదని.. కేవలం చిరుతపులి కళేబరమేనని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిసింది. తన గొర్రెను చంపిందనే కోపంతోనే గొర్రెల కాపరి



దానికి విషపు ఎరవేసి చంపి, అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టినట్లు సమాచారం. ఈ ఘాతుకానికి సంబంధించి పోలీసులు మరికొన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిసింది. నిందితుడిని విచారించిన అనంతరం.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సోమవారం నిర్వహించబోయే మీడియా సమావేశంలో అధికారులు అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం.

# నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వద్ద జరగబోయే ధర్నా విజయవంతం చేయాలి

## టీడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా
## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు

**నవగీతం,మహేశ్వరం:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని టీడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడుతూ ఈనెల 13న(సోమవారం)అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసి నిరసనలు తెలిపాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ ప్రకటించింది.జర్నలిస్టుల హెల్త్‌కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం,హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయక పోవటం, జర్నలిస్టులందరికీ నూతన హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడం లాంటి సమస్యలపై ఆందోళన కార్యక్రమా లు చేపట్టేందుకు రాష్ట్ర కమిటీ కార్యాచరణ ప్రకటించింది.ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం కావటం,అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాడాలి. అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్‌పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారు. జర్నలిస్టులకు పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని, ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తు జర్నలిస్టులు ఆందోళన బాట పట్టాలి.అందుకే ఈనెల13 తేదీన ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న ఆందోళన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజెఎఫ్ సభ్యులంతా తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని తెలియజేస్తున్నాం. నియోజకవర్గ జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని తడక నరసింహ పిలుపునిచ్చారు.

# హర్మ్యూజ్ మళ్లీ మూసివేత.. ప్రపంచానికి చమురు సంక్షోభం.. అట్టుడుకుతున్న పశ్చిమాసియా!


పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వైరం ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరినట్లు కనిపిస్తోంది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నట్లు ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. గల్ఫ్ రీజియన్‌లో అమెరికా సైనిక జోక్యం పూర్తిగా ముగిసేవరకు తమ అనుమతి లేకుండా ఏ ఒక్క నౌకను కూడా ఈ మార్గం గుండా వెళ్లనిచ్చేది లేదని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తెగేసి చెప్పింది. ఇరాన్ తీసుకున్న ఈ దూకుడు నిర్ణయంతో అంతర్జాతీయంగా ఒక్కసారిగా ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఉద్రిక్తతలకు కారణమైన నౌకపై కాల్పుల ఘటన**

ఇరాన్ ఈ అధికారిక ప్రకటన చేయడానికి కొద్ది గంటల ముందే గల్ఫ్ తీరంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌక, తమ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ అనధికారిక మార్గంలో ప్రయాణించిందని ఇరాన్ ఆరోపించింది. దీనిపై స్పందించిన ఇరాన్ బలగాలు సదరు నౌకపై కాల్పులు జరిపాయి. ఈ ఘోర దాడిలో నౌకలోని ఓ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. ఈ ఘటనపై అమెరికా రక్షణ మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇరాన్ అనాగరిక చర్యలను ఎంతమాత్రం సహించబోమని, దీనికి ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**అమెరికా మూడో విడత దాడులు.. 140 లక్ష్యాలు ధ్వంసం!**

రక్షణ మంత్రి హెచ్చరించిన కొద్ది సేపటికే అమెరికా రంగంలోకి దిగింది. ఇరాన్‌పై వరుసగా మూడో విడత భారీ వైమానిక దాడులను ప్రారంభించింది. ఈసారి అమెరికా సైన్యం ముఖ్యంగా హర్మ్యూజ్ తీర ప్రాంతాలు, అలాగే ఇరాన్ వ్యూహాత్మక ప్రాంతమైన బుషెహర్



ప్రావిన్స్‌ను టార్గెట్ చేసింది. ఇరాన్‌కు చెందిన దాదాపు 140 సైనిక, వ్యూహాత్మక లక్ష్యాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అమెరికా వైమానిక దాడుల వల్ల తమ సైనిక స్థావరాలతో పాటు పలు కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా అంగీకరించింది.

**అమెరికా బేస్‌లపై ఇరాన్ ప్రతీకార డ్రోన్ దాడులు**

అమెరికా దాడులకు ఇరాన్ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. గల్ఫ్ దేశాలలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలోని అమెరికా మిలిటరీ క్యాంపులను తాము విజయవంతంగా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఖతార్‌లోని అతిపెద్ద అమెరికా సైనిక స్థావరం ‘అల్ ఉదైద్ ఎయిర్ బేస్’ లోని కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను తాము నాశనం చేశామని ఇరాన్ ప్రకటించింది. దీనితో పాటు జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్ బేస్‌పైన కూడా దాడులు చేసినట్లు పేర్కొంది. అయితే ఈ దాడుల తీవ్రతపై అమెరికా గానీ, ఖతార్ గానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

**భారత్‌కు పెరగనున్న ముప్పు?**

ఇరాన్ కేవలం సైనిక స్థావరాలనే కాకుండా, ఒమన్‌లోని వ్యూహాత్మక దుఖ్మ్ ఓడరేవు పై కూడా దాడులు జరిపినట్లు ప్రకటించడం ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ఈ పోర్టు భారత్ సహా ఆసియాలోని అనేక దేశాలకు చమురు సరఫరా చేయడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోంది. ఇక్కడ ఉద్రిక్తతలు పెరిగితే భారత్‌కు ఇంధన సరఫరా కష్టతరంగా మారే ప్రమాదం ఉంది.

**గ్లోబల్ ఎకానమీపై ప్రభావం ఎంత?**

ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడి చమురులో దాదాపు ఐదో వంతు 20% కేవలం ఈ హర్మ్యూజ్ జలసంధి గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇరాన్ గనుక ఈ మార్గాన్ని దీర్ఘకాలం పాటు మూసివేస్తే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు రికార్డు స్థాయికి చేరతాయి. షిప్పింగ్ కంపెనీలకు రవాణా వ్యయం, ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారీగా పెరుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక మాంద్యానికి దారితీసే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న ఈ యుద్ధ వాతావరణం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా.. ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను ఏ తీరానికి చేరుస్తుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఇరాన్ సీక్రెట్ మిషన్ లీక్? ప్రపంచానికి డేంజర్ బెల్




మధ్యప్రాచ్యంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు మరో కొత్త మలుపు తిరిగాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల తర్వాత ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించినా.. తెరవెనుక మాత్రం సంచలన వ్యూహాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఇరాన్ నిశ్శబ్దంగా తన సైనిక, అణు సంబంధిత మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను ప్రారంభించిందా? అనే ప్రశ్న ఇప్పుడు అంతర్జాతీయ సమాజంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు ఇరాన్‌లోని కొన్ని అత్యంత రహస్య ప్రాంతాల్లో భారీగా పెరిగిన అనుమానాస్పద కదలికలను బట్టబయలు చేశాయి.

**పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో ఏం జరుగుతోంది?**

ఈ తాజా వివాదంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన ప్రాంతం పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్. గతంలో పశ్చిమ దేశాల నిఘా సంస్థలు ఈ ప్రాంతాన్ని ఇరాన్ అణ్వాయుధ పరిశోధనలకు కేంద్రంగా గుర్తించాయి. ఇటీవల జరిగిన దాడుల్లో ఇక్కడి కొన్ని విభాగాలు దెబ్బతిన్నాయి. అయితే తాజా శాటిలైట్ చిత్రాల ప్రకారం దెబ్బతిన్న సైనిక నిర్మాణాలను వేగంగా నిర్మాణం చేస్తున్నారు. భారీ యంత్రాలతో నేలను సమతలీకరిస్తూ కొత్త నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మిలిటరీ కాంప్లెక్స్ పరిసరాల్లో రాత్రింబవళ్లు వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఈ పరిణామాలు చూస్తుంటే ఇరాన్ తన వ్యూహాత్మక సైనిక సదుపాయాలను తిరిగి పూర్వ స్థితికి తెచ్చేందుకు అత్యంత రహస్యంగా మిషన్ మోడ్‌లో పనిచేస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి.

**క్షిపణి స్థావరాలపై నిఘా వర్గాల కన్ను**

కేవలం పార్చిన్ మాత్రమే కాకుండా, తబ్రీజ్, కెర్మాన్‌షా సమీపంలోని కీలక క్షిపణి, వైమానిక స్థావరాల్లో కూడా పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు అంతర్జాతీయ నిఘా వర్గాలు గుర్తించాయి. ముఖ్యంగా భూగర్భ సైనిక స్థావరాల వద్ద భారీ కార్గో వాహనాల కదలికలు భద్రతా నిపుణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇరాన్‌లోని ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్ ప్రాంతాల్లో ప్రస్తుతానికి పెద్దఎత్తున పునర్నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ సైనిక స్థావరాల పునరుద్ధరణ వేగం పశ్చిమ దేశాల్లో కలవరం రేపుతోంది.

**అంతర్జాతీయ ఒప్పందాలకు తూట్లు?**

ఈ రహస్య కార్యకలాపాలు గతంలో అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అణు అవగాహన ఒప్పంద నిబంధనలపై పెద్ద ప్రశ్న మార్క్‌ను ఉంచుతున్నాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాలను కేవలం శాంతియుత అవసరాలకే పరిమితం చేయాలని, అణ్వాయుధాల తయారీ జోలికి వెళ్లకూడదనేది అంతర్జాతీయ నిబంధన. ఒకవేళ ఇరాన్ ఇప్పుడు గీత దాటి సైనిక బలాన్ని పెంచుకుంటే, అది ఒప్పంద ఉల్లంఘనే అవుతుందని పశ్చిమ దేశాలు గట్టిగా వాదిస్తున్నాయి.

**తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి?**

ప్రస్తుతానికి ఈ ఆరోపణలపై ఇరాన్ ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ అమెరికా, యూరప్ దేశాల భద్రతా విశ్లేషకులు ఈ ఉపగ్రహ చిత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భవిష్యత్తులో ఈ రహస్య మిషన్‌కు సంబంధించి మరిన్ని పక్కా ఆధారాలు లభిస్తే.. ఇరాన్‌పై అంతర్జాతీయ సమాజం కొత్త ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉంది. దౌత్యపరమైన ఒత్తిళ్లు పెంచి ఇరాన్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిని చేసే వ్యూహాన్ని రచిస్తున్నారు.ఒకవైపు శాంతి చర్చలు నడుస్తున్నట్లు కనిపిస్తున్నా, మరోవైపు భూగర్భంలో జరుగుతున్న సైనిక ఏర్పాట్లు మధ్యప్రాచ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ ఉపగ్రహ చిత్రాల వెనుక ఉన్న అసలు నిజాన్ని తేల్చడానికి ప్రపంచ దేశాలు ఇప్పుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

# ఫిన్‌లాండ్‌లో హైదరాబాద్ విద్యార్థి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం కేసు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఫిన్‌లాండ్‌లో అనుమానాస్పద స్థితిలో కనిపించకుండా పోయిన వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి కేసులో అక్కడి పోలీసులు కీలక ప్రకటన చేశారు. అయితే పోలీసుల వాదనను మణిదీప్ కుటుంబ సభ్యులు పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. తమ కుమారుడి అదృశ్యం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందంటూ వారు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.

**అసలేం జరిగింది?**

హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి ఇంజినీరింగ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫిన్‌లాండ్ వెళ్లారు. అయితే ఈ ఏడాది మే 5న ఆయన అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యారు. ఆ రోజు నుంచి మణిదీప్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో తాజాగా ఫిన్‌లాండ్ పోలీసుల నుండి మణిదీప్ తల్లిదండ్రులకు ఒక ఈమెయిల్ వచ్చింది. సముద్రతీరంలో ఒక మృతదేహం లభ్యమైందని, బయోమెట్రిక్ పరీక్షల ఆధారంగా అది మణిదీప్‌రెడ్డిదేనని పోలీసులు ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఆధారాలుగా మృతదేహం వద్ద దొరికిన కొన్ని వ్యక్తిగత కార్డుల ఫోటోలను కూడా జత చేశారు.

**65 రోజుల తర్వాత ఎలా దొరుకుతుంది? తల్లిదండ్రుల తీవ్ర అనుమానాలు**

ఫిన్‌లాండ్ పోలీసుల ఈ ప్రకటనను మణిదీప్ తండ్రి ముత్యంరెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీసుల ఇమెయిల్‌పై ఆయన స్పందిస్తూ పలు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. మే 5న అదృశ్యమైన తమ కుమారుడి మృతదేహం, దాదాపు 65 రోజుల తర్వాత సముద్రతీరంలో ఎలా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. అంత కాలం నీటిలో ఉంటే మృతదేహం గుర్తుపట్టేలా ఎలా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌లోని చట్టాల ప్రకారం నిర్దిష్ట గడువులోగా కేసులను క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఆ నిబంధనల వల్లే పోలీసులు వేరే ఎవరిదో మృతదేహాన్ని తమ కుమారుడిదిగా చూపిస్తూ కేసును త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమ కుమారుడి కోసం తాము స్వయంగా ఫిన్‌లాండ్ వెళ్దామనుకుంటే అక్కడి ప్రభుత్వం తమకు వీసా మంజూరు చేయలేదని ముత్యంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌కు చెందిన ఒక వ్యక్తిపై తమకు గట్టి అనుమానాలు ఉన్నాయని, ఆ విషయాన్ని పోలీసులకు చెప్పినా వారు సరిగ్గా దర్యాప్తు చేయలేదని స్పష్టం చేశారు.

**భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి**

“మా అబ్బాయి ఆచూకీ కోసం ఇప్పటికే మేము భారతదేశంలో హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశాం. ఈ వ్యవహారంలో భారత ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఫిన్‌లాండ్

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఐదు ఎకరాల విలువైన భూమి కేటాయింపు

కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన, విద్యకు చిరునామా : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో అందరి సమిష్టి కృషి ఫలించింది, తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు

చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి









**నవగీతం,జగిత్యాల ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని, భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు.ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు.నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, 1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ, విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు. ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 42,661 మంది బోధనా సిబ్బంది, సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన, అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైన్యం, వాయుసేన, నౌకాదళం, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు.రష్యా, నేపాల్, ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి, సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు.జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు.వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,. జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు, ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖాళీలన్నీ వెంటనే భర్తీ చేయాలి

జూలై 15న హైదరాబాద్‌లో జరిగే నిరుద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయండి

సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**నవగీతం : వైరా ప్రతినిధి** ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైరాలో సీపీఎం డివిజన్ కార్యాలయం బోడేపూడి భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నత విద్య పూర్తి చేసినప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ఖాళీ పోస్టుల భర్తీలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు.ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న అన్ని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 15న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే నిరుద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.మహధర్నా పోస్టర్ కరపత్రాలు విడుదల చేశారు.ఈ మీడియా సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్, మాగంటి తిరుమలరావు, బాజోజి రమణ, షేక్ మాజీద్, చిత్తరు నాగరాజు, ద్రోణాదుల నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, బాణాల వెంకట్రావమ్మ, శరబంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం...

**నవగీతం,భీంగల్** :భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు కూరవాలని,పాడి పంటలు బాగుండాలని గ్రామంలొ ఉన్న దేవతలను, సర్వదేవతలను గంగజాలంతో జలాభిషేకం,చేసి ప్రత్యేకంగా పూజలు చేశారు. పంట పొలాల్లో విత్తనాలను విత్తుకొని నెల రోజులైనా వర్షాలు మొఖం చాటేయడంతో పంట పొలాలు బీడు వారూతున్నాయి... ఇప్పటికైనా గ్రామదేవతలు కరుణించి వర్షాలు విస్తారంగా కురవాలని గ్రామస్తులు పూజలు చేశారు. తెల్లవారుజామునే డప్పువాయిద్యాలతో గ్రామం నుండి ఊరేగింపుగా వెళ్లి గ్రామ పొలిమేరలో ఉన్న అన్ని దేవత విగ్రహాలకు,సర్వదేవతలకు



అభిషేకం చేశారు, ఈ కార్యక్రమం లొ గ్రామభివృద్ధి కమిటీ, అధ్యక్షులు పిట్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రాగుల గంగమోహన్, కమిటీ సభ్యులు, అరుణ్,నవీన్, రవి, శ్రీను, నాగరాజ్, సాయిరాం,శ్రీనివాస్, రమేష్,నందు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ పండుగ బోనాలు



**నవగీతం ఇబ్రహీంపట్నం** : ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో మారెమ్మ పండుగ వేడుకలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డప్పు చప్పుల్ల నడుమ బోనాలు ఎత్తుకొని పుర వీధుల్లో శోభయాత్ర చేపట్టారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు.మారెమ్మ పండుగను ప్రతి సంవత్సరశీ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు కుల సంఘ పెద్దలు విడిసి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో వర్షాలు బాగా కూరవాలని పంటలు సమృద్ధిగా పండాలని ముఖ్యంగా గ్రామ ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా ఆయురారోగ్యలు ప్రసాదించాలని గ్రామ దేవత మారెమ్మ ను కోరుకుంటూ ఈ పండుగ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనుకంటి చిన్న వెంకట్, ఉపసర్పంచ్ తుమ్మల జయ నర్షయ్య, జంగా విజయ్, మంగిలిపెల్లి లక్ష్మణ్,తోట గణేష్, తోకల రాజన్న,కాళేశ్వరం రాకేష్, దొంతుల శివ, ఇంద్రకరణ్, సురేష్, దూది గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపనులకు భూమి పూజ చేసిన సర్పంచ్



**నవగీతం, మల్లాపూర్:** మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంజూరు చేయించిన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ ప్రారంభించారు .ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సంజయన్న ఎల్లవేళలా కృషి చేస్తున్నారని రానున్న రోజుల్లో మరికొన్ని నిధులు మంజూరి చేయించి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తారని ఈ సందర్భంగా గ్రామప్రజలా తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లొ గ్రామ సర్పంచ్ పోతావేణి నారాయణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యకులు బొడ్డు రాజేష్ వార్డు సభ్యులు జేడీ ముత్యం, ఊడ్గుల శేఖర్ ,వీడీసీ చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి,మైదాం శేఖర్, ఆర్మూర్ నర్సయ్య, మాజీ సింగిల్ విండో సభ్యులు కుర్మతిరుపతి రెడ్డి, అచ్చరాజం, ఎర్రా రాజాం, లింబద్రి, పుల్లూరి మల్లేశం,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ కార్మికులకు అండగా ఉంటా

బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్



**నవగీతం,జగిత్యాల** : జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు జగిత్యాల జిల్లా బిజెపి కార్మిక విభాగం కన్వీనర్ కట్ట విజయ్ కుమార్ ను విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు ఆదివారం స్వర్ణకార సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కట్ట విజయకుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కార్మికులు వారికి చట్టపరమైన హక్కులు వారికి ప్రభుత్వం తరపున న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అంతేకాకుండా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు,వంగళ భాస్కర్, కడార్ల రత్నయ్య తుమ్మనపల్లి గంగాధర్ తుమ్మనపల్లి కిరణ్ కుమార్,యెగ్యారపు వెంకటరమణ పురుషోత్తం, పట్టణ స్వర్ణకార సంఘం తాజా మాజి అధ్యక్ష కార్యదర్శులు గన్నేరువరం బుచ్చయ్య, గుగ్గిల్ల సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం




**నవగీతం, మల్లాపూర్:** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి ముత్యంపేటతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పొందారు.శిబిరంలో మైత్రి హాస్పిటల్ వైద్య బృందం ప్రజలకు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో మైత్రి హాస్పిటల్ వైద్యుల సేవలు ప్రశంసనీయమని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మల్లాపూర్ అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి, జిల్లా వైస్ గవర్నర్ గుంటుక చంద్రప్రకాశ్, జెర్సీ జోనల్ చైర్మన్ నగునూరి గంగాధర్, కార్యదర్శి మండ స్వామి, కోశాధికారి కల్లెం నాగిరెడ్డి, డైరెక్టర్ గండ్ల శివప్రసాద్, సర్పంచ్ తెలు నరేశ్ ,మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెలుముల శ్రీనివాస్ రావు , లయన్స్ సభ్యుడు సమల్ల విష్ణు
మరిపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జూలై 2026

# గురకకు మాత్ర



జ్వరం మాత్ర మాదిరిగా గురకకూ ఓ మాత్ర ఉంటే బాగుంటుంది కదా. నిద్రలో కాసేపు శ్వాసకు ఆటంకం కలిగించే స్లీప్ అప్నియాతో బాధపడే చాలామంది ఇలాగే అనుకుంటారు. రోజూ ముఖానికి సీప్యాప్ పరికరం ధరించటం తప్పుతుంది మరి. నిజంగా పరిశోధకులు అలాంటి మాత్రే రూపొందించారు. దీని పేరు ఏడీ109. ఆరాక్సీబ్యుటీనిన్, ఆటమోజెటిన్ అనే మందులను కలిపి తయారుచేసిన ఇది మంచి ఫలితం చూపిస్తున్నట్టు మూడో దశ ప్రయోగ పరీక్షలో బయటపడింది. దీన్ని వాడిన వారిలో అప్నియా తీవ్రత 44% వరకు తగ్గినట్టు తేలింది. సుమారు 42% మందిలో తీవ్ర సమస్య కాస్తా ఒక మాదిరి సమస్యగా మారింది కూడా. దాదాపు 18% మందిలో గురక లక్షణాలేవీ కనిపించకపోవటం గమనార్హం.

# గుండెకు బెండ అండ



బెండకాయ అనగానే జిగురుగా ఉంటుందని చాలామంది వద్దంటుంటారు. నిజానికి దీనిలో గుండె ఆరోగ్యానికి, గ్లూకోజు తగ్గటానికి, జీర్ణక్రియ సజావుగా సాగటానికి తోడ్పడే పోషకాలెన్నో ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్ అసలే ఉండదు. అరకప్పు ఉడికించిన బెండకాయలో 6 గ్రా. పిండి పదార్థాలు, 6 కేలరీలు, 2 గ్రా. పీచు, 5 గ్రా. ప్రొటీన్, 8 మి.గ్రా. సోడియం, 8 మైక్రో గ్రా. ఫోలేట్, 32 మైక్రో గ్రా. విటమిన్ కె, 6 మి.గ్రా. క్యాల్షియం, 8 మి.గ్రా. మెగ్నీషియం, 13 మి.గ్రా. విటమిన్ సి, 2 మి.గ్రా. మ్యాంగనీసు ఉంటాయి. రోజూ బెండకాయ తినేవారిలో ట్రైగ్లిజరైడ్లు, మొత్తం కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ (చెడ్డ కొవ్వు), రక్తంలో గ్లూకోజు మోతాదులు తక్కువగా ఉంటున్నట్టు 9 ప్రయోగ పరీక్షల సమీక్ష చెబుతోంది. అంతేకాదు, హెచ్‌డీఎల్ (మంచి కొవ్వు) గణనీయంగా పెరుగుతుండటం విశేషం. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచేవే. బెండకాయలోని వృక్ష రసాయనాలు విశృంఖణ కణాల (ఫ్రీ రాడికల్స్) ఉద్ధృతి తగ్గటానికి తోడ్పడతాయి. ఇలా వాపు ప్రక్రియను అదుపులో పెట్టి, క్యాన్సర్ల ముప్పు తగ్గటానికి దోహదం చేస్తాయి. అలాగే రక్తపోటునూ అదుపులో పెడతాయి. బెండలోని పీచు పదార్థం చక్కెర, పిండి పదార్థాలను త్వరగా జీర్ణం కాకుండా అడ్డుకోవటం ద్వారా రక్తంలో గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉండేలా చూస్తుంది.

ఇందులో జిగురు ద్రవంలాంటి పెక్టిన్ అనే పీచు దండిగా ఉంటుంది. ఇది పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడుతుంది. అందువల్ల మలబద్ధకం గలవారికి మేలు చేస్తుంది. పెద్ద పేగు క్యాన్సర్ ముప్పునూ తగ్గిస్తుంది.

# సిగరెట్లు అప్పుడప్పుడు కాల్చినా తీవ్ర జబ్బుల ముప్పు



సిగరెట్లు రోజూ, చాలా ఏళ్లుగా తాగితేనే ఆరోగ్యానికి హానికరమని చాలామంది భావిస్తుంటారు. వారాంతాల్లోనో, వేడుకల్లోనో, ఒత్తిడికి గురైనప్పుడో ఒకటీ అరా కాల్చితే పెద్దగా ఇబ్బందేమీ ఉండదని అనుకుంటుంటారు. కానీ ఇలా అప్పుడప్పుడూ సిగరెట్లు కాల్చటమూ తీవ్ర జబ్బుల ముప్పు పెరగటానికి కారణమవుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. పొగాకులో క్యాన్సర్ కారకాలు, విషతుల్య పదార్థాల వంటి 7వేలకు పైగా రసాయనాలుంటాయి. రోజూ తాగేవారికీ, అప్పుడప్పుడూ కాల్చేవారికీ మధ్య మోతాదులో తేడా ఉండొచ్చు గానీ హాని కారకాల ప్రభావం విషయంలో శరీరం ఈ వ్యత్యాసాన్ని విడమరచుకోలేదు. ఒకటి అరా కాల్చినా కీలక అవయవాలు, వ్యవస్థల మీద ప్రభావం పడుతుంది. పొగాకు నుంచి వెలువడే పొగకు గుండె రక్తనాళాల వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. పొగ తాగిన మరుక్షణంలోనే రక్తనాళాలు సంకోచిస్తాయి. గుండె వేగం, రక్తపోటు పెరుగుతాయి. పొగలోని కార్బన్‌మోనాక్సైడ్ మూలంగా రక్తంలో ప్రసారమయ్యే ఆక్సిజన్ స్థాయులు తగ్గుతాయి. దీంతో గుండె మరింత బలంగా పనిచేయాల్సి వస్తుంది. అసలే పొగ అలవాటులేని వారితో పోలిస్తే అప్పుడప్పుడు సిగరెట్లు తాగినవారికీ గుండె జబ్బు ముప్పు గణనీయంగా పొంచి ఉంటున్నట్టు పరిశోధనలు

## స్మశాన వాటికకు దారేది..?

రోడ్డుపై నిర్లక్ష్యం తక్షణమే నిర్మించాలని డిమాండ్!



**నవగీతం ?తల్లాడ ప్రతినిధి:** అన్నారుగూడెం నుండి నరసింహారావుపేట, జన్నారం గ్రామాలకు రైతులు వెళ్లే ప్రధాన వ్యవసాయ రహదారి దశాబ్దాలుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. అలాగే స్మశాన వాటికకు కూడా ఇదే ప్రధాన దారి కావడంతో, శోకసముద్రంలో మునిగి పార్థివ దేహాన్ని తీసుకుపోయె ఆ నలుగురు రోడ్డుపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి ప్రయాణం నరకప్రాయమైంది. ఈ రోడ్డును నిర్మిస్తే తదితర గ్రామాలకు ప్రయాణ మార్గం ఎంతో సులువవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి శాశ్వత రోడ్డు పనులు చేపట్టాలని గ్రామస్థులు ధర్నా చేస్తూ డిమాండ్ చేస్తున్నారు.

## కార్యకర్తకు అండగా నిలిచిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ



**నవగీతం: వైరా ప్రతినిధి** వైరా మున్సిపాలిటీలోని రెండో వార్డులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త బత్తుల లింగరావును ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జునరావు పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులతో కలి 50 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన లింగరావు ధైర్యంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎలాంటి అవసరం వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అధైర్యపడకుండా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, తిరుపతి శ్రీను, అదూరి ప్రేమ్ కుమార్, కరుకొండ బోసు, మాదినేని లక్ష్మణ్, పణితి శాంతయ్య, యంగ్రాతి గోపాలరావు, మాచర్ల శంకర్, వేముల శివ, దేవళ్ల శ్రీను, పల్లపు రాంబాబు, వెంకన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఓటరు సమగ్ర సర్వే (సర్) పై హెల్ప్ డెస్క్



**నవగీతం, మల్లాపూర్:** భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రస్తుతం ఎన్యూమరేషన్ ఫారమ్ పంపిణీ మరియు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా మల్లాపూర్ గ్రామ ప్రజలకు సహాయం అందించేందుకు భరతమాత కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి మండలం ఉపాధ్యక్షులు లవంగ శివ పట్టణ అధ్యక్షులు ముష్కిరి రాజ్ కుమార్ బూత్ అధ్యక్షులు ఎర్ర రాజు ముత్యాల గంగరాజాం బి ఎల్ ఏ-2 లు కనక రాకేష్ ముస్కరి రమేష్ బండి స్వామి బండి సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఫిన్‌లాండ్‌లో హైదరాబాద్ విద్యార్థి మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం కేసు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఫిన్‌లాండ్‌లో అనుమానాస్పద స్థితిలో కనిపించకుండా పోయిన వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి కేసులో అక్కడి పోలీసులు కీలక ప్రకటన చేశారు. అయితే పోలీసుల వాదనను మణిదీప్ కుటుంబ సభ్యులు పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. తమ కుమారుడి అదృశ్యం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందంటూ వారు సంచలన ఆరోపణలు చేస్తున్నారు.

**అసలేం జరిగింది?**

హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన మణిదీప్‌రెడ్డి ఇంజినీరింగ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఫిన్‌లాండ్ వెళ్లారు. అయితే ఈ ఏడాది మే 5న ఆయన అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యారు. ఆ రోజు నుంచి మణిదీప్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు, స్నేహితులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో తాజాగా ఫిన్‌లాండ్ పోలీసుల నుండి మణిదీప్ తల్లిదండ్రులకు ఒక ఈమెయిల్ వచ్చింది. సముద్రతీరంలో ఒక మృతదేహం లభ్యమైందని, బయోమెట్రిక్ పరీక్షల ఆధారంగా అది మణిదీప్‌రెడ్డిదేనని పోలీసులు ఆ ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఆధారాలుగా మృతదేహం వద్ద దొరికిన కొన్ని వ్యక్తిగత కార్డుల ఫోటోలను కూడా జత చేశారు.

**65 రోజుల తర్వాత ఎలా దొరుకుతుంది? తల్లిదండ్రుల తీవ్ర అనుమానాలు**

ఫిన్‌లాండ్ పోలీసుల ఈ ప్రకటనను మణిదీప్ తండ్రి ముత్యంరెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీసుల ఇమెయిల్‌పై ఆయన స్పందిస్తూ పలు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. మే 5న అదృశ్యమైన తమ కుమారుడి మృతదేహం, దాదాపు 65 రోజుల తర్వాత సముద్రతీరంలో ఎలా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. అంత కాలం నీటిలో ఉంటే మృతదేహం గుర్తుపట్టేలా ఎలా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్‌లోని చట్టాల ప్రకారం నిర్దిష్ట గడువులోగా కేసులను క్లోజ్ చేయాల్సి ఉంటుందని, ఆ నిబంధనల వల్లే పోలీసులు వేరే ఎవరిదో మృతదేహాన్ని తమ కుమారుడిదిగా చూపిస్తూ

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కొడిమ్యాల, నవగీతం:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ సమీపంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవూరి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు రాజేష్, నేరెళ్ల మహేష్ బండ శ్రీనివాస్ రెడ్డి, గుడి మల్లికార్జున్ రెడ్డి. పర్లపల్లి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గాజుల అజయ్ మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి గోల్కొండ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ

గుండ్రప్ప శివాలయం, శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కొడిమ్యాల,నవగీతం:** కొడిమ్యాల మండల కేంద్రంలో మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గుండ్రప్ప శివాలయం, ఊళ్ల పోచమ్మ సమీపంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గుండ్రప్ప శివాలయంలో ప్రధాన అర్చకులు దెందుకూరి భాస్కర్ పంతులు వేదమంత్రోచ్చారణల నడుమ పరమేశ్వరునికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, అన్నపూజ నిర్వహించారు. అనంతరం శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణకు భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల రాకపోకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా హనుమాన్ సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి మాస శివరాత్రి సందర్భంగా మండల ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ధన, వస్తు, శ్రమ రూపేణ సహకారం అందించిన దాతలకు, గ్రామ ప్రజలకు, మహిళలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దెందుకూరి భాస్కర్ పంతులు, శ్రీ హనుమాన్ సేవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎంపి--పీఎంపి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నవగీతం, మల్లాపూర్:** మల్లాపూర్ మండల ఆర్ఎంపి--పీఎంపి సంఘ ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల సంఘం అధ్యక్షుడిగా మొగిలిపేట గ్రామానికి చెందిన పెరంబుదూరి రమణ, ఉపాధ్యక్షుడిగా మల్లాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి రాకేష్ మరియు కోశాధికారిగా రుద్ర రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా కమిటీ ప్రతినిధులు, మండలంలోని ఆర్ఎంపి--పీఎంపి వైద్యులు అభినందనలు తెలిపారు. వైద్యుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. జిల్లా అధ్యక్షులు కుసుమ శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రశేఖర రావు కోశాధికారి గూడా లక్ష్మీనారాయణ గౌరాధ్యక్షులు గోదారపు జ్ఞానేశ్వర్ జిల్లా బండి సెంటర్ జిల్లా అధికార ప్రతినిధి బత్తుల అశోక్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ చందా శ్రీపతి జోడల్ ఉపాధ్యక్షులు జాగరి నర్సింలు వారి తోపాటు మండలానికి చెందిన వివిధ గ్రామాల చెందిన ఆర్ఎంపిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జూలై 2026

# డబ్బు గుంజేందుకే నా పరువు తీశారు: పంజాబ్ కింగ్స్ ప్లేయర్

### తప్పుడు ఎఫ్ఐఆర్‌తో తనను బ్లాక్‌మెయిల్ చేశారన్న శశాంక్ సింగ్

### డబ్బు గుంజడానికే పరువు తీసే కుట్ర జరిగిందని ఆరోపణ

### పనిలో పెట్టుకున్న వ్యక్తికి 9 కేసుల నేర చరిత్ర ఉందని వెల్లడి

### మా వాదన వినకుండానే కేసు నమోదు చేశారంటూ ఆవేదన




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ క్రికెటర్ శశాంక్ సింగ్ తనపై, తన కుటుంబంపై ఇటీవల నమోదైన కేసుపై తాజాగా స్పందించాడు. సెలబ్రిటీగా తనకున్న పేరును దెబ్బతీసి, డబ్బు గుంజేందుకే ఓ వ్యక్తి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సంచలన ఆరోపణలు చేశాడు. తనపై దాడి జరిగిందంటూ ఓ వంట మనిషి పెట్టిన కేసు పూర్తిగా కట్టుకథ అని, ఇది పరువు తీసి డబ్బు రాబట్టేందుకు పన్నిన కుట్ర అని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ ద్వారా వివరించాడు.గత నెలలో భోపాల్‌లోని తమ నివాసంలో పనిచేసే వంట మనిషిపై దాడి చేసి, ఫోన్ లాక్కున్నారని శశాంక్ సింగ్, ఆయన తండ్రి, రిటైర్డ్ స్పెషల్ డీజీపీ శైలేష్ సింగ్‌పై రతిబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను శశాంక్ పూర్తిగా ఖండించాడు. “నిజానిజాలు తెలుసుకోకుండా వేలమంది నన్ను దూషించారు. ఒక నిరుపేదను కొట్టిన వ్యక్తిగా నన్ను చిత్రీకరించారు. ఈ ఘటన నన్ను మార్చేసింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలు నేర్పింది” అని ఆవేదన వ్యక్తం చేశాడు.తమ వద్ద పనికి చేరిన వ్యక్తి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండేదని, ఇంట్లో తిరుగుతూ ఫొటోలు తీసి ఇతరులకు పంపేవాడని శశాంక్ తెలిపాడు. దీంతో మూడో రోజే అతడిని పనిలో నుంచి పంపించేశామని, అప్పుడు అతను ఆరోగ్యంగానే వెళ్లాడని స్పష్టం చేశాడు. “ఆ తర్వాత అతడు తీవ్రంగా గాయపడినట్లు వీడియోలో చూసి మేం షాక్ అయ్యాం. పోలీసు రికార్డుల ప్రకారం అతనిపై అప్పటికే హత్యాయత్నం, గృహ చౌర్యం, దాడి, బెదిరింపులు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు సహా మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయి. తన గుర్తింపును దాచుకోవడానికి మూడు వేర్వేరు పేర్లు వాడుతున్నాడు” అని శశాంక్ వెల్లడించాడు.ఒక తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా తనపై ఒత్తిడి తెచ్చి, డబ్బు రాబట్టుకోవాలన్నదే అతని ప్రణాళిక అని తాను నమ్ముతున్నానని శశాంక్ పేర్కొన్నాడు. “సాధారణ బాధితులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే ఇబ్బంది పడుతుంటే, మా వైపు వాదన వినకుండానే ఇంత వేగంగా కేసు ఎలా నమోదు చేశారని ఆశ్చర్యపోయాను” అని అన్నాడు. ఏప్రిల్ 30న కూడా తాను ఇలాంటి పనే చేశానని వస్తున్న వార్తలను కొట్టిపారేశాడు. ఆ రోజు తాను ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్నానని, కనీస నిజ నిర్ధారణ లేకుండా వార్తలు రాసి పరువు తీస్తున్నారని విమర్శించాడు.ఈ అనుభవంతో కొన్ని కఠినమైన పాఠాలు నేర్చుకున్నానని చెబుతూ, ప్రజలకు శశాంక్ ఒక ముఖ్యమైన సూచన చేశాడు. “ఇంట్లో పనిచేసే వారిని నియమించుకునే ముందు రిజిస్టర్డ్ ఏజెన్సీల ద్వారా, పూర్తి పోలీసు వెరిఫికేషన్ తర్వాతే తీసుకోవాలి. జాలి అనేది ఇంగితజ్ఞానాన్ని భర్తీ చేయకూడదు. సత్యానికి సమయం పట్టినా, చివరికి అదే గెలుస్తుంది” అని చెప్పుకొచ్చాడు.

# భారత జట్టులో భారీ మార్పులు.. గంభీర్ నమ్మిన బంటులపై వరుసగా వేటు?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు ఓటముల పరంపర కొనసాగుతున్న వేళ తెరవెనుక మరో పెద్ద సంక్షోభం స్టార్ట్ అయింది. ఐర్లాండ్ చేతిలో 2--0తో, ఇంగ్లాండ్ చేతిలో 4--0 తేడాతో టీ20 సిరీస్‌లను ఘోరంగా ఓడిపోవడంతో.. ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో అనిశ్చితి నెలకొంది. జట్టు ప్రదర్శనపై బీసీసీఐ త్వరలోనే రివ్యూ మీటింగ్ నిర్వహించనుండగా, ఆలోపే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బిగ్ షాక్ తగిలింది. గంభీర్ కి ఎంతో నమ్మకంగా జట్టులోకి తీసుకున్న సపోర్ట్ స్టాఫ్?లోని ఇద్దరు తప్పుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుత ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్కాట్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ భారత్‌ను వీడబోతున్నట్లు తెలుస్తుంది.

**భారత్‌ని వీడి ఐపీఎల్‌లోకి:**

గత 2024లో గౌతమ్ గంభీర్ భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు, ఈ ఇద్దరు కోచ్‌లు జట్టులో జాయిన్ అయ్యారు. ఇండియన్ బౌలింగ్, బ్యాటింగ్ విభాగాలను బలోపేతం చేయడం కోసం గంభీర్ స్వయంగా వీరిద్దరిని తుది జట్టులోకి తీసుకున్నాడు. కానీ, ర్యాన్ టెన్ డోస్కాట్ టీమిండియాతో కొనసాగడానికి అంతగా ఇంట్రెస్ట్ చూపించలేదు.. ఏడాది పాటు జట్టుతో కలిసి ప్రయాణించిన తనకు ఇబ్బందిగా మారిందని ఆయన బీసీసీఐకి తెలిపినట్లు టాక్. దీనికి తోడు ఆయన ఒక ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీతో కోచింగ్ పదవి కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్త కథనాలు నడుస్తున్నాయి. మరోవైపు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా వచ్చే సిరీస్ ముగిసిన తర్వాత తన భవిష్యత్తుపై తుది నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది.

**జింబాబ్వే టూర్‌కు గంభీర్ ఔట్:**

ఇంగ్లండ్ టూర్ ముగిసిన వెంటనే ఇండియన్ టీమ్ జూలై 2026 చివరి వారంలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జింబాబ్వేతో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. జూలై 23న మొదటి టీ20, జూలై 25న రెండో మ్యాచ్, జూలై 26న మూడో మ్యాచ్ జరగనున్నాయి. కానీ, ఈ జింబాబ్వే పర్యటనకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ని బీసీసీఐ తప్పించింది. అతడికి రెస్ట్ ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. గంభీర్ స్థానంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ టూర్ కి తాత్కాలిక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.

**శ్రీలంక టూర్ కి కొత్త బౌలింగ్ కోచ్:**

ఒకవేళ మోర్నీ మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్కాట్ ఇద్దరూ జట్టు నుంచి తప్పుకోవాలని ఫిక్స్ అయితే, బీసీసీఐ చాలా వేగంగా స్పందించాల్సి ఉంది. ఎందుకంటే ఆ వెంటనే శ్రీలంక పర్యటనకు టీమిండియా వెళ్లబోతుంది. ఆగస్టు 2026లో జరగబోయే ఈ శ్రీలంక టూర్ లో ఇండియా రెండు టెస్టుల సిరీస్ ఆడబోతుంది. ఆగస్టు 15వ తేదీన గాలే వేదికగా మొదటి టెస్ట్, ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబో వేదికగా రెండో టెస్ట్ జరగనున్నాయి. మోర్కెల్ లేకపోతే, ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా ఉన్న టీమిండియా మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీని శ్రీలంక టూర్‌కు తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా పంపడానికి బీసీసీఐ యోచిస్తుంది.

**ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్‌పైనా వేటు?**

భారత్ వరుస పరాజయాలతో కేవలం అసిస్టెంట్, బౌలింగ్ కోచ్‌లు మాత్రమే కాదు, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ పోస్టుపై కూడా కత్తి వేలాడుతుంది. గత కొంతకాలంగా ఇండియన్ టీమ్ ఫీల్డింగ్ ప్రమాణాలు భారీగా పడిపోవడంతో.. బోర్డు ఆయనపై కూడా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద గంభీర్ కోచింగ్ టీమ్‌లోని సభ్యులు తప్పుకోవడానికి రెడీ కావడం, మరికొందరిపై బీసీసీఐ వేటు వేసేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో టీమిండియా సపోర్ట్ స్టాఫ్ పూర్తిగా మారిపోయే ఛాన్స్ కనిపిస్తున్నాయి.

# 230 కోట్ల ఆస్తిపరుడైనా సాధారణ జీవితం!



నాభా నటేష్ 'గోల్డెన్ అవర్' గ్లామర్ - కెరీర్, అరంగేట్రం రాబోయే చిత్రాలు

కోలీవుడ్ అత్యంత ప్రతిభావంతులైన నటులలో ధనుష్ ఒకరు. నటుడిగా, గాయకుడిగా, గీత రచయితగా, దర్శకుడిగా , నిర్మాతగా పరిశ్రమలో తనదైన ముద్ర వేసారు. కెరీర్ ఆరంభం నుండి గ్లోబల్ స్టార్ స్థాయి వరకు ఆయన ఎదిగిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకం. అంతేనా 230 కోట్ల రూపాయల ఆస్తిపరుడు. విలాసవంతమైన జీవనశైలి తో పాటు అత్యంత సంపన్న నటులలో ఒకరిగానూ నిలుస్తున్నారు. ధనుష్ ఆస్తుల విషయానికి వస్తే ఆయనకు చెన్నైలోని ప్రతిష్టాత్మకమైన పోయెస్ గార్డెన్‌లో 150 కోట్ల రూపాయల విలువైన బంగ్లా ప్రధానాకర్షణగా నిలుస్తుంది. అత్యంత భద్రత .. ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ భవనం నగరంలోని అత్యంత ఖరీదైన నివాస ప్రాంతాల్లో ఒకటి. అంతే కాదు అళ్వార్‌పేట ప్రాంతంలో 18 కోట్ల రూపాయల విలువైన మరొక లగ్జరీ బంగ్లా కూడా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు ఆయన ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న దూరదృష్టిని తెలియజేస్తున్నాయి. వాహనాల విషయానికి వస్తే ధనుష్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. సేకరణలో రోల్స్ రాయిస్ ఘోస్ట్, రోల్స్ రాయిస్ స్పెక్టర్ , బెంట్లీ కాంటినెంటల్ జిటి , ఫోర్డ్ ముస్టాంగ్ వంటి అత్యంత ఖరీదైన వేగవంతమైన వాహనాలున్నాయి. 7.5 కోట్ల రూపాయల విలువైన రోల్స్ రాయిస్ స్పెక్టర్ ఎలక్ట్రిక్ సెడాన్‌ను ఇటీవల కొనుగోలు చేసారు. ఆధునిక సాంకేతికత .. విలాసం పట్ల ఆసక్తిని చాటి చెబుతోంది. ధనుష్ ఒక్కో చిత్రానికి 20 నుంచి 35 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా కూడా భారీగా ఆర్జిస్తున్నారు. ప్రతి నెలా సుమారు 3 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని పొందుతుంటారని అంచనా. అంతర్జాతీయ చిత్రాల్లో నటించడం, సొంత నిర్మాణ సంస్థ వుండర్‌బార్ ఫిలిమ్స్ ద్వారా చిత్రాలను నిర్మించడం వంటివి ధనుష్ ఆర్థిక మూలాలను మరింత బలోపేతం చేస్తున్నాయి.అంతటి సంపద, విలాసాలు ఉన్నా? ధనుష్ వ్యక్తిగతంగా చాలా సాధారణంగా ఉంటుంది. బయటకు వెళ్లాలంటే పలానా బ్రాండ్ కారు ఉండాలని లేదు. ఆ సమయానికి ఏది అందుబాటులో ఉంటే అందులో వెళ్లిపోతారు. షూటింగ్ సమయంలో ఎలాంటి పరిస్థితులున్నా? సర్దుకుపోవడం ధనుష్ ప్రత్యేకతగా చెబుతున్నారు. అలాగే పనిపై చూపే నిబద్ధత ..క్రమశిక్షణే ధనుష్ ని ఈ స్థాయికి చేర్చాయి. దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో కొనసాగుతున్నా? ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటారు. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తనను తాను మలచుకోవడం ధనుష్ ప్రత్యేకత. ఆస్తులు ఎంతటివైనా? తన నటనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల మనసుల్లో ఆయన సంపాదించుకున్న గుర్తింపు అన్నిటికంటే మిన్న. ఆర్థికంగా ఎంత ఎదిగినా? కళాత్మక విలువలను వదులుకోకుండా, నటుడిగా , దర్శకుడిగా కొత్త శిఖరాలను అధిరోహించడం ధనుష్ గొప్పతనం.



స్టైలిష్ ఫోటోషూట్ లుక్‌లో ఐశ్వర్య రాజేష్ ఆకర్షణీయ మైన రూపం

Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001.
Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184.
Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.